




# విజయభాను




విశాఖపట్నం, శనివారం 10-10-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 28 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## పాసవాన్‌కు రాష్ట్రపతి, ప్రధాని నివాళి





దిల్లీ : అనారోగ్యంతో కన్నుమూసిన కేంద్రమంత్రి, లోక్ జనశక్తి పార్టీ(ఎల్‌జేపీ) వ్యవస్థాపక అధ్యక్షుడు రాంవిలాస్ పాసవాన్‌కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళు లర్పించారు. ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకొన్న పాసవాన్ గురువారం సాయంత్రం ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఈ ఉదయం భౌతికకాయాన్ని దిల్లీలోని ఆయన నివాసానికి తరలించారు.

అక్కడ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీ, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు పాసవాన్ పార్థివదేహానికి అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. కేంద్రమంత్రి మృతికి సంతాప సూచకంగా రాష్ట్రపతిభవన్, పార్లమెంట్‌పై జాతీయ జెండాలను అవనతం చేశారు. శనివారం పట్నాలో పాసవాన్ అంత్యక్రియలు జరగనున్నాయి.

వర్తమాన రాజకీయాల్లో అత్యంత శక్తిమంతమైన దళిత నాయకుడిగా ఎదిగిన పాసవాన్ గురువారం సాయంత్రం కన్నుమూశారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, లోక్‌సభ సభ్యుడు చిరాగ్ పాసవాన్ ట్విటర్ ద్వారా వెల్లడించారు. బిహార్ ఎన్నికల సమయంలో పాసవాన్ మృతిచెందడం ఆ పార్టీ వర్గాలను శోకసంద్రంలో ముంచింది.

## పాశ్వాన్ బాధ్యతలు చేపట్టిన పీయుష్ గోయల్



న్యూఢిల్లీ: కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ కు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ వినియోగదారుల వ్యవహారాల శాఖ అదనపు బాధ్యతలను శుక్రవారం అప్పగించారు. కేంద్రమంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ గురువారం కన్నుమూసిన సంగతి తెలిసిందే. దీనితో ఈ శాఖకు సంబంధించిన అదనపు బాధ్యతలను పీయుష్ గోయల్ కు అప్పగించారు. గత కొన్ని వారాలుగా పాశ్వాన్ ఢిల్లీలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు ఇటీవలే గుండె శస్త్ర చికిత్స జరిగింది. ఆయన మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి తన సహచరులు జేపీ నడ్డాతో కలిసి పాశ్వాన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయామని మోదీ పేర్కొ?న్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో ఆరోగ్య మిత్రలు తప్పనిసరి

### కోవిడ్ నివారణ చర్యలపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి : ఆరోగ్యశ్రీ ఆస్పత్రులన్నింటిలో ఆరోగ్యమిత్రలను తప్పనిసరిగా నియమించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్య సేవలు, సదుపాయాలకు ఇక నుంచి గ్రేడింగ్ విధానం అమలు చేయాలని.. 15 రోజుల్లోగా ఈ ప్రక్రియ అంతా పూర్తి కావాలని తెలిపారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో కోవిడ్-19 నివారణ చర్యలపై సమీక్ష జరిపారు. డిప్యూటీ సీఎం ఆళ్లనాని, సీఎస్ నీలంసాహ్ని, డీజీపీ సవాంగ్ హాజరయ్యారు.

"ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, వైద్యుల అందుబాటు, ప్రమాణాలతో కూడిన ఔషధాలు, శానిటేషన్, నాణ్యతతో కూడిన ఆహారం, ఆరోగ్యమిత్రలు ఈ ఆరు ప్రమాణాలు ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో కచ్చితంగా అమలవ్వాలి. అన్ని కోవిడ్ ఆస్పత్రుల్లోనూ ఇవే ప్రమాణాలు పాటించాలి.

రోగులకు ఆరోగ్య మిత్రలు పూర్తి స్థాయిలో సేవలందించాలి. 104 కాల్ సెంటర్ మరింత సమర్థంగా పని చేయాలి. అధికారులు ఈ కాల్ సెంటర్ పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలి. ప్రతి రోజూ తప్పనిసరిగా మాక్ కాల్స్ చేయాలి. ఫోన్ చేసిన అర గంటలో బెడ్ల కేటాయింపు జరగాలి.

హోం ఐసొలేషన్‌లో ఉన్న వారికి మెడికల్ కిట్లు అందాలని" సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

## అన్‌లాక్ 5 ఏపీలో పాటించాల్సిన నిబంధనలు


అమరావతి: ఇటివల కేంద్ర ప్రభుత్వం ఆన్‌లాక్ 5 మార్గదర్శకాలను ప్రకటించడంతో.. కరోనా నుంచి ప్రజల జీవన విధానం సాధారణ స్థితికి వచ్చింది. దాదాపు అన్ని రకాల వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు యతావిధిగా సాగుతున్నాయి. అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్న ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధిదంచిన అన్‌లాక్ 5.0 గైడ్‌లైన్స్‌ను విడుదల చేసింది. రద్దీగా ఉండే ప్రదేశాల్లో మాస్కులు, భౌతికదూరం తప్పనిసరి అని పేర్కొంది. సినిమాహాళ్లు, షాపింగ్ మాల్స్, షాపుల వద్ద శానిటైజర్లు ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రజారవాణాలో కోవిడ్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ప్రార్థనా మందిరాల్లో కూడా కోవిడ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

మాస్క్ లేకుంటే షాపింగ్ మాల్స్, సినిమా హాల్స్‌లో ప్రవేశం నిరాకరించాలని తెలిపింది. కోవిడ్ నిబంధనలు అమలయ్యేలా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారి ఉండేలా నిర్ణయించిన ప్రభుత్వం బస్టాండ్, రైల్వేస్టేషన్లలో మాస్క్‌లు ధరించేలా ప్రచారం

తరువాయి 2లో..

## వడ్డీరేట్లు యాథాతథమే

### ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్



ముంబయి: నిపుణుల అంచనాలను నిజం చేస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) మరోసారి కీలక వడ్డీరేట్లను యథాతథంగానే కొనసాగించింది. ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ శుక్రవారం ప్రకటించింది. రెపో రేటును 4శాతంగా, రివర్స్ రెపో రేటును 3.35శాతంగానే కొనసాగించాలని ఆర్‌బీఐ నిర్ణయించింది. దీంతో పాటు మరికొంతకాలం అకామిడేటివ్ విధానాన్ని కొనసాగిస్తామని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు.

కరోనాపై పోరులో భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం నిర్ణయాత్మక దశలోకి ప్రవేశించిందని గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం నాటికి ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే అవకాశముందని అంచనా వేశారు. అప్పటికి జీడీపీ వృద్ధి రేటు కూడా పాజిటివ్ జోన్‌లోకి వచ్చే అవకాశాలున్నాయని ఆశా భావం వ్యక్తం చేశారు. మూడో త్రైమాసికంలో ఆర్థిక కార్యకలాపాలు గాడిలో పడతాయన్నారు.

ప్రస్తుతం ఆర్‌బీఐ వద్ద సరిపడా నగదు ఉందని శక్తికాంత దాస్ తెలిపారు. వ్యవస్థలోకి నగదు ప్రవాహాన్ని పెంచేందుకు వచ్చే వారంలో రూ. 20,000 కోట్ల మేర ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రియల్ జీడీపీ వృద్ధిరేటు 9.5శాతం వరకు తగ్గవచ్చిని అంచనా కట్టింది.

చివరిసారిగా మే 22న ఆర్‌బీఐ వడ్డీరేట్లలో మార్పులు చేసింది.

రెపో రేటును అత్యంత కనిష్ఠంగా 4శాతానికి పరిమితం చేసింది ఆ తర్వాత ద్రవ్యోల్బణం నానాటికి పెరుగుతుం డంతో మే తర్వాత నుంచి ఆర్‌బీఐ వడ్డీరేట్ల జోలికి పోలేదు.

## కోవిడ్‌పై పోరుకు ప్రజాచైతన్య కార్యక్రమం



న్యూఢిల్లీ: కోవిడ్‌పై పోరాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజల్లో అవగాహనా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా కరోనాను ఓడించడానికి ప్రజలందరూ మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని దేశ ప్రజలను ప్రధాని మోదీ, మంత్రులు కోరారు. రానున్న పండుగల సీజన్, శీతాకాలం, అన్ని ఆర్థిక కార్యకలాపాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జనాందోళన్ పేరుతో ఈ అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాగ్రత్తలు పాటించకపోతే కరోనా కేసుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ప్రజలే కేంద్రంగా నడుస్తుందని మోదీ అన్నారు. దేశ ప్రజలంతా ఒక్కతాటిపైకి వచ్చినప్పుడే కోవిడ్ లాంటి మహమ్మారిపై పోరాడగలుగుతామని హోం మంత్రి అమిత్‌షా అన్నారు. 'యునైట్ 2 ఫైట్ కరోనా'హ్యాష్‌టాగ్‌తో ఈ వైరస్ నుంచి ప్రజలను రక్షించడానికి మన ప్రయత్నాలను ముమ్మరం చేయాలని మోదీ అన్నారు.

## ఏపీ పాలిసెట్ 2020 ఫలితాలు విడుదల

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పాలిసెట్-2020 ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. ప్రసాదం పాడులోని సాంకేతిక విద్య కమీషనర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంత రాము, సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ ఎంఎం నాయక్ పాలిసెట్ ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీ పాలిసెట్ 2020లో 84 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ సీఎస్ అనంతరాము తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. పాలిసెట్ 2020 పరీక్షకు 88,372 మంది అభ్యర్థులు నమోదు చేసుకొన్నారు. అందులో 71,631 మంది పరీక్ష రాయగా 84 శాతంతో 60,780 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 50,706 మంది పరీక్షలు రాయగా 42,313 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 20,925 మంది పరీక్షలు రాయగా 18,467 మంది ఉత్తీర్ణత సాధించారు. పశ్చిమ గోదావరికి చెందిన మట్టా దుర్గా సాయి కీర్తి తేజ 120 మార్కులతో టాప్ 1 లో నిలిచారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సుంకర అక్షయ ప్రణీత్ 119 మార్కులతో రెండో ర్యాంకు, తూర్పు

తరువాయి 2లో..






### పేదవారు చదువుకోవాలన్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాన్ని

## ముఖ్యమంత్రి ఆచరణలో అమలు చేస్తున్నారు

### రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : మట్టిలో మాణిక్యాలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆనందపురం మండలం గిడిజాల జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రూ.1350/- విలువ చేసే 1) 3 జతల ఏకరూప దుస్తులు 2) స్కూలు బ్యాగు 3) ఒక జత బూట్లు మరియు 2 జతల సాక్సులు 4) స్కూలు బెల్టు 5) నోటు పుస్తకాలు 6) పాఠ్యపుస్తకాలు గల కిట్లను పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారు చదువుకోవాలన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్

ఆశయాన్ని ముఖ్యమంత్రి ఆచరణలో అమలుచేస్తూ, రాష్ట్రంలో ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో శత శాతం బాలబాలికలు

తరువాయి 2లో..

## దుర్గాలమ్మను దర్శించుకున్న రూరల్ తహశీల్దార్ నరసింహమూర్తి



మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ లో గల జాతరగట్టు పై వెలసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని విశాఖ రూరల్ తసీల్ధార్ నరసింహమూర్తి దంపతులు కుటుంబంతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు.

అధిక ఆశ్వయుజ మాసం 4వ శుక్రవారం సందర్భంగా దుర్గాలమ్మ అమ్మవారికి ఎంఆర్ఓ ప్రత్యేక పూజ, అభిషేకాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు, ఈ సందర్భంగా తసీల్ధార్ మాట్లాడుతూ కోవిద్ నిబంధనలు పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ అమ్మవారి దర్శనం కల్పిస్తున్న ఆలయ కమిటీని అభినందించారు. అనంతరం కమిటీ సభ్యులు తీసిల్ధార్ రేగులగడ్డ నర్సింహమూర్తిని వారి సతీమణి ఈశ్వరిబాయి దంపతులను సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు, ఈ కార్యక్రమంలో VRO అప్పారావు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, కార్యదర్శి నాగోతి తాతారావు, పిళ్లా వెంకటరమణ, పోతిన రాంబాబు, ఆలయ అర్చకులు పట్నాల ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ ప్రాంతాలలో ప్రత్యామ్నాయ పంటలు

శ్రీకాకుళం : వర్షాభావ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె నివాస్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ పంట కాలంలో 2 లక్షల 38 వేల హెక్టార్ల సాధారణ విస్తీర్ణంలో పంటలు వేయాల్సి ఉండగా, వివిధ మండలాల్లో వర్షాభావం కారణంగా 2 లక్షల 14వేల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగుచేస్తున్నారని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు వేసిన తర్వాత వర్షాలు లేకపోవడం వలన పంటలు ఎండిపోయాయని, ఈ పంట నష్టం అధిగమించడానికి వ్యవసాయ శాఖ తాత్కాలిక (కంటిన్జెన్సీ) ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆయన వివరించారు. ఆయా ప్రాంతాలలో తక్కువ కాల పరిమితి గల మినుము, పెసర, వేరుశనగ, రాగి మొదలగు పంటల విత్తనాలు రాయితీపై రైతులకు సరఫరా చేయుటకు నిర్ణయించడం జరిగిందని చెప్పారు.

విత్తనా ధరలు రాయితీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.మినుములు ఐపియు 2-43 రకం పూర్తి ధర కిలోకు రూ.96.60 కాగా రూ.28.98 రాయితీ ఇవ్వడం జరుగుతుందని, రైతు రూ.67.62 చెల్లించాలని కలెక్టర్ నివాస్ చెప్పారు.

పెసలు ఐపియం 2-14 రకం పూర్తి ధర కిలోకు రూ.106.52 కాగా రూ.31.96 రాయితీ ఇవ్వడం జరుగుతుందని, రైతు రూ.74.56 చెల్లించాలని కలెక్టర్ చెప్పారు.

రాగి శ్రీచైతన్య రకం పూర్తి ధర కిలోకు రూ.63.91 కాగా రూ.31.96 రాయితీ ఇవ్వడం జరుగుతుందని, రైతు రూ.31.95 చెల్లించాలని అన్నారు.వేరు శనగ కె6 రకం పూర్తి ధర కిలోకు రూ.78.50 కాగా రూ.31.40 రాయితీ ఇవ్వడం జరుగుతుందని, రైతు రూ.47.10 చెల్లించాలని చెప్పారు.రైతులు తమకు కావలసిన విత్తనాలు కొరకు గ్రామ రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులును (వి.ఎ.ఎ)ను సంప్రదించి డి.క్రిష్ యాప్ లో తమ పేరును నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. విత్తన ధర చెల్లించి నేరుగా ఆర్.బి.కె ల నుండి విత్తనాలను పొందాలని ఆయన కోరారు. రబీ కాలమునకు అవసరమైన విత్తనాలు కూడా ఏపీసీడ్స్ సంస్థ సిద్ధం చేసారని అన్నారు.

## ఈనెల 17న వర్చువల్ లోక్ అదాలత్

శ్రీకాకుళం : వర్చువల్ లోక్ అదాలత్ ను ఈ నెల 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నోడల్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. వర్చువల్ లోక్ అదాలత్ ను బ్లూ జీన్స్ యాప్ లేదా వాట్సాప్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వర్చువల్ లోక్ అదాలత్ ను 17వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి జిల్లా కోర్టు ఆవరణ నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు, చెక్ బౌన్సు కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మోటారు ఏక్సిడెంటు కేసులు (వాహన ప్రమాద కేసులు), విడాకులు మినహా ఫ్యామిలి డిస్ప్యూట్స్ (విడాకులు మినహా మిగిలిన కుటుంబ కలహాల కేసులు), లేబర్ అండ్ ఎంప్లాయిమెంటు కేసులు (కార్మిక, యాజమాన్య కేసులు), కాంపౌండబుల్ క్రిమినల్ కేసుల (రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు) పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్ర వారం ఒక ప్రకటన జారీ చేస్తూ సంబంధిత శాఖలు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల సమ్మతితో కేసులు పరిష్కారానికి చక్కటి అవకాశమని ఆయన అన్నారు. సంబంధిత కేసులకు సంబంధించిన కక్షిదారులు పరిష్కారానికి వాట్సప్, మెయిల్ ద్వారా సమాచారాన్ని అందించవచ్చని చెప్పారు. జిల్లాలో ఇతర కోర్టులలోనూ వర్చువల్ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

### పేదవారు చదువుకోవాలన్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాన్ని

## ముఖ్యమంత్రి ఆచరణలో అమలు చేస్తున్నారు



పాఠశాలలకు హాజరై గుణాత్మక విద్యను అభ్యసించాలని, మెరుగైన ఫలితాలను సాధించాలనే లక్ష్యంతో జగనన్న విద్యా కానుక కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు వరకు జిల్లాలో 43 మండలాలలో 4064 పాఠశాలలలో 2,03,200 మందికి విద్యాకానుక కిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

నాడు-నేడు కార్యక్రమం క్రింద పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆడపిల్లలకు సాధికారత రావాలంటే చదువు ద్వారానే సాధ్యమని తద్వారా తమకాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా ఎదుగుతారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇంటివద్దకే తీసుకువెళ్లామన్నారు. అగనంపూడి- బోగాపురం మెట్రోరైల్ ప్రాజెక్టు ద్వారా విశాఖనగరం అభివృద్ధి చెందుతుందన్నారు.

జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్ మాట్లాడుతూ ఎవరూ ఆర్థిక ఇబ్బందులతో చదువు మద్యలో మానివేయకూడదని





ప్రభుత్వం విద్యార్థులకు అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని తెలిపారు. జగనన్న విద్యాకానుక వలన విద్యార్థుల ఆత్మ విశ్వాసం పెరుగుతందని తెలిపారు.

ముఖ్యమంత్రి వారి ఆదేశాలమేరకు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలో గల పాఠశాలలు, హస్టల్స్, ఆశ్రమ పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా 30 శాతం అనగా 1100 పాఠశాలలను సుమారు 360 కోట్ల రూపాయలతో మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, మంచినీరు, కరెంటు, టాయిలెట్స్, కాంపౌండు వాల్ మొదలైన 9రకాల అవసరాలకు ప్రాధాన్యమిచ్చి పనులు పూర్తిచేయడం జరిగిందని తెలిపారు.

2023 సంవత్సరానికి జిల్లాలో మొత్తం పాఠశాలలకు నాడు-నేడు కార్యక్రమంద్వారా మౌళిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. అదే విధంగా త్వరలో అంగన్వాడి సెంటర్లను ప్రి ప్రైమరీ స్కూలుగా మార్పుచేసి 3-6 సంవత్సరాల పిల్లలకు విద్యనందించనున్నట్లు తెలిపారు. అందుకుగాను అంగన్వాడి సెంటరు నిర్మాణానికి అయ్యే ఖర్చును 10 లక్షలరూపాయల నుండి 15 లక్షలకు పెంచి మంజూరు చేయడమైనదని తెలిపారు. విద్యార్థుల శరీర పెరుగుదలకు అవసరమైన పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో గోరుముద్ద పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దానికి అవసరమైన మెనూ మార్చి అందించడం జరిగిందని తెలిపారు. జగనన్న వసతి విద్యాదీవెన పథకం ద్వారా ఉన్నత చదువులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. అనేక ఉన్నత విద్యా సంస్థలను విశాఖజిల్లాలో నెలకొల్పడం జరిగిందని తెలిపారు. జాయింటు కలక్టరు అరుణ్ బాబు మట్లాడుతూ నాడు-నేడు పనులను నాణ్యతలో రాజీపడకుండా చేపట్టడం జరిగిందని తెలిపారు. నాడు-నేడు పనులు పూర్తయిన పాఠశాలలలో చేరుటకు విద్యార్థులు పోటీపడుతున్నారని, సీట్లకొరత ఏర్పడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి, సమగ్ర శిక్ష అదనపు పదక సంచాలకులు బి. మల్లిఖార్జునరెడ్డి, ఉప విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, ప్రధానోపాద్యాయులు ఇ.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

### అన్‌లాక్ 5 ఏపీలో పాటించాల్సిన నిబంధనలు

నిర్వహించాలని, మైక్ అనౌన్స్‌మెంట్ ఏర్పాటు చేయాలని పేర్కొంది. సినిమా హాల్స్‌లో కోవిడ్ నిబంధనలపై టెలీ ఫిల్మ్ ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాని వెల్లడించింది. స్కూళ్లు, విద్యా సంస్థలు, పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహించే చోట కేంద్ర మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. విద్యార్థులు, అధ్యాపకులు ప్రతి పీరియడ్ తర్వాత శానిటైజేషన్ చేసుకునేలా యాజమాన్యాలకు ఆదేశాలు ఇవ్వాలని తెలిపింది.

### ఏపీ పాలిసెట్ 2020 ఫలితాలు విడుదల

గోదావరి జిల్లాకు చెందిన సవిలత శ్రీదత్త శ్యామ సుందర్ 118 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. 2020-21 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటుకు సంబంధించి 271 కళాశాలల్లో 66,742 సీట్లు అందుబాటులో ఉన్నాయిఅని అనంతరాము పేర్కొన్నారు.

### పోలింగ్‌బూత్ ల మార్పులు, ఓటరు జాబితాపై

## అన్ని పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం



భీమునిపట్నం: భారత ఎన్నికల కమిషన్ వారి ఆదేశముల మేరకు 20-భీమిలి నియోజక వర్గం పరిదీలో గల పోలింగ్ బూత్ ల యొక్క మార్పులు మరియు ఓటరు జాబితా విషయమై శుక్రవారం అన్ని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.

ఇందులో ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ సువర్ణ బాయి , వై ఎస్ ఆర్ పార్టీ నాయుకులు శిల్ల భాస్కర్ రెడ్డి, అల్లిపిల్లి నరసింగరావు, అప్పికొండ. అప్పలనాయుడు, శిల్ల..వంశీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి తెడ్డు రామదాసు లు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం

శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయ తలపెట్టిన గృహనిర్మాణ పథకం అమలులో నాణ్యత, తదితర అంశాలను పాటిచడంలో తీసుకోవలసిన చర్యలపై గృహనిర్మాణ సంస్థ ఇంజినీర్లకు శిక్షణ ఇప్పించడానికి తిరుపతి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ.ఐ.టీ)తో గృహనిర్మాణ శాఖ అవగహన ఒప్పందం (మీాఖ) కుదుర్చుకుంది. ఇందులో భాగంగా గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లకు, గ్రామ సచివాలయ ఇంజనీరింగు సహాయకులకు నాలుగు రోజుల ఇంటర్నెట్ ఆధారిత శిక్షణా తరగతులు గురువారం ప్రారంభం అయ్యాయి. శిక్షణకు హాజరైన ఇంజనీర్లను ఉద్దేశించి అజయ్ జైన్ మాట్లాడుతూ పేదలందరికీ నాణ్యమైన గృహాలు కట్టాలని ముఖ్యమంత్రి, నిర్ణయించారని, గృహనిర్మాణానికి నాణ్యమైన ఇనుము, సిమ్మెంటు ఇతర ముడిపదార్థాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. గృహ నిర్మాణంలో ఆధునిక పద్ధతులు, విధిగా పాటించాల్సిన అంశాలపై ఇంజినీర్లు శిక్షణ పొందాలని ఆయన సూచించారు. కాలుష్య రహితంగా పూర్తి భద్రతా ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని అయన సూచించారు. శిక్షణ తరగతులు నిరంతరం కొనసాగుతాయని, ఇంజినీర్ల బృందాలను తిరుపతి ఐ.ఐ.టికి పంపిస్తామని, అక్కడ ఉన్న ల్యాబులు ఇతర కట్టడాల వివరాలపై ఇంజినీర్లు అవగాహన పెంచుకోవచ్చని అని అయన వివరించారు. రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.యస్.నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా ఈ శిక్షణ తరగతులలో పాల్గొంటున్నారని, వారికి కూడా ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, నాణ్యతపరమైన విషయంలో సందేహాలు ఉంటే శిక్షణా తరగతులలో నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. తిరుపతి ఐ.ఐ.టీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ ప్రసంగిస్తూ సివిల్, పర్యావరణ విభాగాలకు చెందిన సీనియర్ ప్రొఫెసర్లు ఈ శిక్షణ తరగతులలో పాల్గొని వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహనిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ సి.హెచ్.మల్లికార్జున రావు మాట్లాడుతూ వివిధ స్థాయిలకు చెందిన 11 వందల మందికి పైగా ఇంజినీర్లు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని, నిర్మాణంలో ఎదురయ్యే సమస్యలపై అవగహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నుండి ఇంటర్నెట్ ద్వారా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ టి.వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు, గ్రామ సచివాలయ ఇంజనీరింగు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 38వవార్డు అధ్యక్షుడు గోడీ నరసింహాచారి, పక్కీ కొండబాబు, తాళాబత్తులు మూర్తి, శశి,చిన్ని కిష్టా, కార్యకర్తలు రక్తదానం శిబిరంలో పాల్గొన్నారు.



### 23వవార్డులో

## స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం

విశాఖపట్నం : విశాఖ జోన్-3లో 23 వార్డు రంగి రాజు వీధి ఏరియా స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరుగా ఉంచాలని మీ ఇంటి వద్దకు వచ్చిన మున్సిపాలిటీ సిబ్బందికి చెత్తని వేరు చేసి ఇవ్వాలని కోరుతూ పరిశుభ్రంగా లేనిచో మలేరియా డెంగ్యూ వ్యాధుల వ్యాప్తి చెందుతాయని, ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించి శానిటైజర్ వాడుతూ ఉండాలని ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా శానిటరీ సూపర్వైజర్. డేవిడ్ జీవరత్నం మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.కె.రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోవిడ్‌లో జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయం

## - ప్రభుత్వ సాయం అందించేకు కృషిచేస్తా
## - విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపనందేంద్ర




విశాఖపట్నం : కోవిడ్-19లో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు అందించిన సేవలు అత్యంత ప్రశంసనీయమని విశాఖ శారదాపీఠాదిపతులు స్వరూపనందేంద్ర సరస్వతి, సౌత్మనందేంద్ర సరస్వతిలు కొనియాడారు. శుక్రవారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు శారదాపీఠాధిపతులను మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. తొలుత పీఠం ప్రాంగణంలో గల రాజశ్యామలా అమ్మవారి, ఇతర దేవతామూర్తులను ఆయన దర్శించు కున్నారు. అనంతరం స్వామీజీలను కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కోవిడ్-19లో జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి తమ విధులు నిర్వహించారన్నారు. ప్రజలను కోవిడ్ బారిన పడకుండా అపరమత్తం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. అయితే ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు సాయం అందించే విధంగా చూడాలని శ్రీనుబాబు స్వామీ జీలు కోరారు. దీనితో వారు సానుకూలంగా స్పందించి జర్నలిస్టులకు తగు మేలు జరిగేవిధంగా కృషిచేస్తానని హామి ఇచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణకు విశాఖ శారదాపీఠం నిరంతరం కృషిచేస్తూనే వుంటుందని ఇందుకోసం ఎవరి స్థాయిలో వారు ముందుకు రావాలని స్వామీజీలు పిలుపునిచ్చారు.

## ఉక్కు కార్మికుల సమస్యలపై
# రాజీ లేని పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

గాజువాక : ఉక్కు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉక్కు యాజమాన్యం స్పందించకపోతే కార్మికులు ఆందోళన బాట తప్పదని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ హెచ్చరించారు. శనివారం స్టీల్ప్లాంట్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న కార్మికుల ఆశలపై నడ్డివిరచిందని మండి పడ్డారు. ఉక్కు కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజీ లేనిపోరాటం చేస్తుందని అన్నారు. కార్మిక హక్కులు, సంస్థ ప్రయోజనాలు కాపాడేందుకు ఎంతటి పొరటానికైనా సిద్ధమని అన్నారు. ఈ సమావేశంలో ఇంటక్ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

# జీవితాన్ని కావ్యంగా మలచుకున్న కవి అడివి బాపిరాజు

### - ప్రెసిడెంట్ సన్‌మూర్తి

విశాఖపట్నం : ప్రముఖ నవలా రచయిత స్వాతంత్ర సమర యోధులు బహుముఖప్రజ్ఞాశాలి కులపతి అడివి బాపిరాజు 125 వ జయంతి ఉత్సవాలు బీచ్ రోడ్ లోని విగ్రహం వద్ద గురువారం ఉదయం నిర్వహించారు. అడివిబాపిరాజు మెమోరియల్ ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సన్ మూర్తి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు భాషాభివృద్ధికి తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేసిన అడవిబాపిరాజు రచయితగానే కాకుండా సినీ ఆర్ట్ డైరెక్టర్ గా, న్యాయవాదిగా, చితాకరుణిగా, ప్రిన్సిపాల్‌గా బహుముఖ పాత్రలు పోషించారు. ఆయన రాసిన గోన గన్నారెడ్డి, హిమబిందు, అనుష్ మతి, నారాయణ రావు, నరుడు, జాజిమల్లి, వీణ, రాగమాలిక, తరంగిణి, అంజలి వంటి అనేక నవలలు తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. చిత్రకారునిగా అనేక ప్రముఖ చిత్రాలను గీసి తన ప్రతిభను చాటు కున్నారు. అడవి బాపిరాజు మెమోరియల్ ట్రస్ట్ తరపున త్వరలో గ్రంధాలయాన్ని నెలకొల్పుతామని వర్కింగ్ ప్రెసిడెంట్ సన్ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైటర్ డా.బాబ్జి, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, మెలోడీ క్రియేటర్స్ సి.హెచ్.వి. సత్య నారాయణ తో పాటు పలువురు కళాకారులు రచయితలు పాల్గొన్నారు.

## ఈనెల 17నుండి శ్రీశ్రీశ్రీ మహాకామేశ్వరి పీఠంలో
# శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవములు



విశాఖపట్నం : శ్రీశ్రీశ్రీ మహా కామేశ్వరి పీఠంలో శ్రీ యద్దనపూడి అయ్యన్న పంతులు ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవములు ఈ నెల 17వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగుతున్నది. ఈ కార్యక్రమమునకు విశిష్ట అతిథి సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణముఖ్య అతిథిగా విచ్చేయు చున్నారు. 27వ తేదీన ఉదయం 9.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం జరుగుచున్నది. శ్రీమాన్ పానంగిపల్లి రంగనాథాచార్య స్వామి వారి బృందంచే కళ్యాణోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుపబడును. ఉత్తమ ప్రజా సేవకులు, ఆధ్యాత్మికవేత్త శ్రీమాన్ ఎం.వి.రాజశేఖర్ గారిచే వ్యాఖ్యానము, కళ్యాణోత్సవం అనంతరం అన్నసంతర్పణ జరుగును. అలాగే ఈ మహాకామేశ్వరి పీఠంలో ప్రతిరోజు కనకధార మహా యజ్ఞం, చండీయాగం, కాలసర్ప దోష నివారణ, నాగశాంతి మహాయజ్ఞం ప్రతీరోజూ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం శ్రీ మహాకామేశ్వరీ పీఠం, పెందుర్తి జంక్షన్ నుంచి సబ్బవరం వెళ్లే దారిలో సాధు మఠం దాటిన తర్వాత ఎడమవైపు శ్రీ మహాకామేశ్వరి పీఠంలో జరుగును. కావున భక్తులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి దేవి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందుతారని యద్దనపూడి అయ్యన్నపంతులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఎన్ఏడి ఫ్లైఓవర్ కు ద్రోణంరాజు శ్రీనివాస్ పేరు పెట్టాలి

### - విశాఖ అభివృద్ధిలో ద్రోణంరాజు కుటుంబ సభ్యుల పాత్ర కీలకం
### - ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాలు ముక్తకంఠంతో సహకరించాలి
### - పీసీసీ వైస్ ఛైర్మన్ (బీసీసెల్)మూల వెంకటరావు



విశాఖపట్నం : దివంగత నేత ద్రోణం రాజు శ్రీనివాస్ చేసిన సేవలకు గుర్తింపుగా విశాఖ లో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి కి ఆయన పేరు పెట్టాలని పీసీసీ వైస్ చైర్మన్ బిసి సెల్ మూల వెంకట్ రావు కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్ల మెంట్ సభ్యులు ప్రజాప్రతి నిధులు, ఆయన అభి మానులు, అన్ని పార్టీల నాయ కులు ఆలోచించి ఈ మేరకు సమిష్టి నిర్ణయం తీసుకొని ముఖ్యమంత్రి వర్యులకు తెలియజేయాలన్నారు . ఎన్ఏడి ఫ్లైఓవర్ గా పిలిచే కంటే ద్రోణంరాజు శ్రీనివాస రావు ఫ్లైఓవర్ గా పిలిస్తే ఆయన సేవలకు గుర్తింపు లభిస్తుంది. ఆయన తండ్రి ద్రోణంరాజు సత్యనారాయణ సమయం నుంచి వారి కుటుంబం విశాఖ ప్రజలకు విశేష సేవలం దిస్తోంది. విశాఖ నగరానికి తలమాని కమైన ఎంపీపీ కాలనీ దేశంలోనే కాదు ఏషియా లోనే అతిపెద్ద కాలనీ గా గుర్తింపు పొందింది. అది ద్రోణంరాజు సత్యనారాయణ కూడా వుడా చైర్మన్ గా ఉన్నప్పుడు సాకారమైంది. ప్రస్తుతం విశాఖ ప్రజల దాహార్తిని తీరుస్తున్న మేఘాద్రి గడ్డ రిజర్వాయర్ కూడా ద్రోణంరాజు సత్య నారా యణ కాలంలోనే జరిగింది. ఆయన సేవలకు గుర్తింపుగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మెఘాద్రిగడ్డ కు ద్రోణంరాజు సత్య నారా యణ రిజర్వాయర్ గా నామకరణం చేశారు. కాబట్టి ఆ కుటుంబానికి విశాఖ ప్రజలతో మహానేత రాజశేఖరరెడ్డి తో కూడా విశేష అనుబంధం ఉంది. ద్రోణంరాజు శ్రీనివాస్ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యేగా, టిటిడి పాలకమండలి సభ్యులుగా, వియంఆర్‌డిఏ మొట్ట మొదటి ఛైర్మన్‌గా అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఎన్ఏడి ఫ్లైఓవర్ కు ఆయన పేరును ముఖ్యమంత్రి ప్రకటించాలని విశాఖ ప్రజలు కోరుతున్నారని మూల వెంకటరావు తెలియజేశారు.

# ఏపీఐఐసీ ప్యాకేజీ తక్షణమే చెల్లించాలి



అచ్యుతాపురం : పూడి మడక మత్స్యకారులకు ప్యాకేజీ అందనివారికి తక్షణమే ఏపీఐఐసీ ప్యాకేజీ చెల్లించాలని మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం పూడి మడక సచివాలయం వద్ద మత్స్యకార్మిక సంఘం నాయకులు ప్యాకేజీ అందనివారితో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్యాకేజీ కోసం మత్స్యకారులు 3 సంవత్సరాలు నుంచి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న పట్టించుకొనే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధిలు, అధికారులు స్పందించి ప్యాకేజీ చెల్లించాలన్నారు .అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు చేపల తాతయ్య, ప్యాకేజీ అందనివారు ఉన్నారు.

# మెగా రక్తదాన శిబిరానికి 59వవార్డ్ తేదేపా శ్రేణులు



గాజువాక: నగరంలోని జిల్లా ఎన్టీఆర్ భవన్ లో తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా రక్త దాన శిబిరానికి పశ్చిమ నియోజకవర్గ 59 వార్డ్ తెదేపా కార్పొరేటర్ అభ్యర్థి లాలం లావణ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లాలం లావణ్య మాట్లాడుతూ రక్త దానంతో ఎంతో మందికి ప్రాణ దానం చెయ్యొచ్చునని, అపోహలు వీడి ప్రతీ ఒక్కనై రక్త దానం చేసి ఆపద లో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు. పశ్చిమ తెదేపా శాసనసభ్యులు గణబాబు సూచనలు మేరకు, తెదేపా ఎమ్మెల్యే, వెండితెర హీరో నందమూరి బాలకృష్ణ పిలుపు మేరకు విశాఖ జిల్లా ఎన్టీఆర్ భవన్ లో జరిగిన మెగా రక్తదాన శిబిరం లో పాల్గొన్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో 59 వార్డ్ నాయకులు కొత్తపల్లి సూరి అప్పారావు, అలిషా, రామ్మోహన్ నాయుడు, లక్ష్మి, రాజుకుమార్, నవీన్, కరున్, శారధి, వసంత్, రాంబాబు, సంతోష్, జగదీష్, యశ్వంత్, యోగేష్ మరియు యువత హాజరయ్యారు.

# కృష్ణకుమారికి ఏయూ డాక్టరేట్



ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయం గణిత విభాగం పరిశోధక విద్యార్థిని కృష్ణ కుమారి పరనమ్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం పిహెచ్‌డి డిగ్రీను ప్రకటించింది. ఈ సందర్భంగా విద్యాలయ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో

ఉత్తర్వులు కృష్ణకుమారికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సుస్థిర ప్రగతికి నీటి వనరులు అంశంపై నేడు వెబినార్

ఆంధ్రాయూనివర్శిటీ : సుస్థిర నీటి వనరుల నిర్వహణ అంశంపై నేడు అంతర్జాతీయ వెబినార్‌ను నిర్వహిస్తున్నట్లు వెబినార్ కన్వీనర్ ఆచార్య పి.జగదీశ్వరరావు, ఆచార్య ఎం.ప్రసాద రావులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం, జపాన్‌లోని యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ ఇనిస్టిట్యూట్ ఫర్ ద అడ్వాన్స్‌డ్ స్టడీ ఆఫ్ సస్టైనబులిటీ(యుఎన్‌యు-ఐఏఎస్) సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. విశాఖ జిల్లాలో నీటి వనరుల నిర్వహణ సవాళ్లు-వ్యూహాలు అంశంపై సదస్సులో చర్చిస్తామన్నారు. సదస్సులో జపాన్, భారత్‌కు చెందిన నిపుణులు ప్రసంగాలు ఉంటాయన్నారు.

# డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ

## విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన రెక్టార్ ఆచార్య సమత

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సందేహాలు, ప్రశ్నలకు రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబులు సమాధనమిచ్చారు. కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య సి.హెచ్ పాండు రంగా రెడ్డి, దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరి ప్రకాష్, డిఆర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలలో 'జగనన్న విద్యాకానుక'

విశాఖపట్నం : రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'జగనన్న విద్యాకానుక' కార్యక్రమమును రెండవ రోజు అనగా శుక్రవారం గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు అవంతి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వారు మరియు ఇతర అధికార్లు, పేరెంట్స్ కమిటీ ఆద్వర్యములో జిల్లా ప్రాదమికోన్నత పాఠశాల, గిడిజాల ఆనందపురం మండలము నందు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమము జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో శత శాతం బాల బాలికలు పాఠశాలలకు హాజరై గుణాత్మక విద్యను అభ్యసించి మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించాలనే గొప్ప లక్ష్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న విద్యా కానుక కార్యక్రమం జిల్లా లో గల 43 మండలముల లోని 3,17,202 మంది ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు రూ.1350/- విలువ చేసే 3 జతల ఏకరూప దుస్తులు బ్యాగు, 1జత బూట్లు & 2 జతల మేజోలు, బెల్ట్ మరియు నోట్ పుస్తకాల జగనన్న విద్యాకానుక కిట్టు గా ప్రతి విద్యార్థికి పంపిణి తేదీ:08/10/2020 నుండి 15 నియోజక వర్గాలలో గౌరవ మంత్రివర్యులు సంబంధిత శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, జిల్లా కలెక్టర్ మరియు ఇతర జిల్లా అధికారుల సమక్షంలో ప్రారంభించబడింది. జగనన్న విద్యాకానుక ప్రారంభ కార్యక్రమం అనంతరం రాబోయే 3 రోజులలో విద్యార్థి కిట్లను పాఠశాల తల్లితండ్రుల కమిటీ సభ్యులు మరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో విద్యార్థుల తల్లు లకు రోజుకి పాఠశాలలో 1/3 వంతు విద్యార్థులకు రోజుకు 50 మంది విద్యార్థులకు మించకుండ రోజు ఉదయం 09.00 గంటల నుంచి పాఠశాల సిబ్బంది ద్వారా పంపిణి చేయబడుతుంది. ఈ విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమంలో విద్యార్థి తల్లియొక్క బయోమెట్రిక్/ఐరిస్ ద్వారా కోవిడ్-19 నియమ నిబంధలను పాటిస్తూ పజరు నమోదును తీసుకుంటున్నాము. ప్రస్తుతముబయోమెట్రిక్/ఐరిస్ ప్రక్రియ అప్లోడ్ లో సాంకేతిక సమస్యల కారణంగా సైట్ ను ఆపడం జరిగింది.

ఆఫ్ లైన్ ద్వారా సేకరించన సమాచారం ప్రకారము ఈ రోజు వరకు 43 మండలములలో మొత్తము 4064 పాఠశాలకు గాను సుమారు 2,03,200 విద్యార్థులకు జగనన్న విద్యాకానుక పంపిణీ చేయడం జరిగిందని అని శ్రీ. బి. లింగేశ్వర రెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి ఎక్స్ ఆఫీసియో పథక సమన్వయకర్త మరియు మల్లికార్జున రెడ్డి, అదనపు పథక సమన్వయకర్త, సమగ్ర శిక్ష వారు తెలియజేశారు.

## ఈనెల 12వతేదీ నుండి
# డ్రైవింగ్ లైసెన్సుల స్లాట్లు పెంపు

విశాఖపట్నం: కరోనా అరికట్టేందుకు తీసుకున్న చర్యలలో భాగంగా డ్రైవింగు లైసెన్సు స్లాట్లను తగ్గించడం జరిగింది.

ప్రజల సౌకర్యార్థం లెర్నింగ్ లైసెన్సు మరియు డ్రైవింగ్ లైసెన్సుల స్లాట్లను ఈనెల 12వతేదీ నుండి విశాఖపట్నం, అనకాపల్లి, గాజువాక, నర్సీపట్నం కార్యాలయాలలో పెంచడం జరిగింది.

కావున ఈ సౌకర్యాన్ని వినియోగించుకోగలరని ఉప రవాణా కమిషనర్ తెలియజేశారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-41-2020, తేదీ. 03.10.2020

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/విజయనగరం వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/పి.వే/విజయనగరం సెక్షన్ నందు మెయిన్ లైను పైన కి.మీ. 797/0 నుంచి 831/0 వరకు గరివిడి (EX)- అలమండ (EX) మరియు కి.మీ. 464/17 నుంచి 465/31 వరకు రాయగడ-విజయనగరం సెక్షన్ నందు 30.09.2021 కాలం ముగిసే వరకు పి.వే పనులు నిర్వహణ కొరకు జోనల్ కాంట్రాక్టు.

పని విలువ సుమారు: ₹ 1,77,16,454.45, బయానా: ₹ 2,38,600/-.

(2) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-42-2020, తేదీ. 03.10.2020

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/విజయనగరం వారి పరిధిలోని రాయగడ-విజయనగరం లైనులో సీనియర్ సెక్షన్ ఇంజనీరు/గజపతినగరం సెక్షన్ యొక్క డొంకినవలస (EX)-గొట్లాం (IN) మధ్య సెక్షన్ నందు 30.09.2021 కాలం ముగిసే వరకు పి.వే పనులు నిర్వహణ కొరకు జోనల్ కాంట్రాక్టు.

పని విలువ సుమారు: ₹ 1,59,73,566.39, బయానా: ₹ 2,29,900/-.

(3) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-43-2020, తేదీ. 03.10.2020

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/విజయనగరం వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/పి.వే/చీపురుపల్లి సెక్షన్ నందు కి.మీ. 762/0 నుంచి 797/0 వరకు దూసి (EX) - నెల్లిమర్ల (EX) సెక్షన్ నందు 30.09.2021 కాలం ముగిసే వరకు పి.వే పనులు నిర్వహణ కొరకు జోనల్ కాంట్రాక్టు.

పని విలువ సుమారు: ₹ 1,66,43,766.02, బయానా: ₹ 2,33,200/-.

(4) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-44-2020, తేదీ. 03.10.2020

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/శ్రీకాకుళం రోడ్ వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/పి.వే/శ్రీకాకుళం రోడ్ సెక్షన్ నందు హరిశ్చంద్రపురం (EX)-పొందూరు (EX) స్టేషన్ల మధ్య సెక్షన్ నందు 30.09.2021 కాలం ముగిసే వరకు పి.వే పనులు నిర్వహణ కొరకు జోనల్ కాంట్రాక్టు.

పని విలువ సుమారు: ₹ 1,79,05,073.78, బయానా: ₹ 2,39,500/-.

(5) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-45-2020, తేదీ. 03.10.2020

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/శ్రీకాకుళం రోడ్ వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/పి.వే/నౌపడ సెక్షన్ నందు పలాస (EX)-హరిశ్చంద్రపురం(EX) మధ్య సెక్షన్ నందు 30.09.2021 కాలం ముగిసే వరకు పి.వే పనులు నిర్వహణ కొరకు జోనల్ కాంట్రాక్టు.

పని విలువ సుమారు: ₹ 1,74,17,225.07, బయానా: ₹ 2,37,100/-.

(6) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-46-2020, తేదీ. 03.10.2020

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/శ్రీకాకుళం రోడ్ వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/పి.వే/పర్లాకిమిడి సెక్షన్‌లో నౌపడ-గుణుపూర్ లైను నందు నౌపడ (EX)-గుణుపూర్ (IN) స్టేషన్ల మధ్య సెక్షన్ నందు 30.09.2021 కాలం ముగిసే వరకు పి.వే పనులు నిర్వహణకొరకు జోనల్ కాంట్రాక్టు.

పని విలువ సుమారు: ₹ 1,62,12,409.89, బయానా: ₹ 2,31,100/-.

పని పూర్తి చేయు కాలం: (అన్ని టెండర్ల కొరకు) 12 నెలలు.

టెండరు ముగింపు తేదీ & సమయం (అన్ని టెండర్ల కొరకు): 03.11.2020న 1330 గంటలకు

పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇట్టి ఇ-టెండర్లుకు సంబంధించి పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-288/L/20-21

# విజయభాను సంపాదకీయం

## జగిత్యాలలో.. జిగేలు రాణులు

సీతాకోకచిలుకలు..మనిషికి వరుసకు మేనత్తలు అవుతాయి. ఎందుకంటే, అతడికంటే ముందే, భూమిమీద ఉద్భవించాయి. ఆ ఎగిరే పూలు..పర్యావరణ మార్పులకు సూచికలు. జీవ వైవిధ్యానికి పంచప్రాణాలు. అందానికి చిరునామాలు. ఆకర్షణలో అయస్కాంతాలు! కాటుక వర్ణంలో కనిపించేవి కొన్నయితే.. అరుణవర్ణంలో మెరిసిపోయేవి మరికొన్ని! పసుపు ఛాయలో జిగేల్‌మనేవి కొన్నయితే.. మేఘవర్ణంతో ఆకట్టుకునేవి ఇంకొన్ని! ప్రకృతిలోని రంగులన్నీ సీతాకోక చిలుకమ్మకు అందమైన కోకలే!

సీతాకోకచిలుకలు స్వతహాగా కీటక జాతికి చెందినవి. తేనెటీగలు, చిమ్మెటలతోపాటు జీవ వైవిధ్యంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి. వీటి జీవితకాలం తొమ్మిది నెలలు. అంటే, ఓ బిడ్డ తల్లి కడుపులో జీవం పోసుకుని.. ఈ ప్రపంచం మీదికి అడుగుపెట్టే సమయానికంతా ఓ సీతాకోక చిలుక జీవిత చక్రం పూర్తి అవుతుంది. అయితేనేం, బతికినంతకాలం ఆనందంగా బతుకుతాయి. పచ్చదనాన్ని ప్రేమిస్తాయి. ప్రాణవాయువంటే ప్రాణం ఇస్తాయి. వాటి జీవితంలో నాలుగు దశలు ఉంటాయి. మొదటిది లార్వా దశ. ఇది మొక్కల ఆకులను అంటిపెట్టుకుని ఉంటుంది. రెండోది కోశస్థ దశ. ఆరు నుంచి ఏడు రోజుల్లో ఒక నిర్మాణం ఏర్పడుతుంది. ఈ దశలో తన చర్మం ద్వారా శ్వాసిస్తుంది. దీన్నే గొంగళిపురుగు దశ అంటారు. ఈ దశలో కండ్లు ఏమంత ప్రభావవంతంగా ఉండవు. ఆకులను తిని తన పరిమాణాన్ని పెంచుకుంటుంది. మూడోది విశ్రాంత దశ లేదా ప్యూపా దశ. గొంగళి పురుగు తన చుట్టూ ఒక కోశాన్ని అల్లుకుంటుంది. మొక్కను గట్టిగా పట్టుదారంతో అంటిపెట్టుకుని ఉంటుంది. ప్యూపా దశ నుంచి గొంగళి పురుగు కాస్తా సీతాకోకచిలుకగా మార్పు చెందుతుంది. నాలుగోది ప్రౌఢ దశ. గొంగళి పురుగు కోశాన్ని తొలగించుకుని, చిన్న సీతాకోకచిలుకగా బయటికొస్తుంది. త్వరలోనే ఇది ప్రౌఢ సీతాకోకచిలుకగా మారుతుంది. ఆ దశలో సీతాకోక చిలుక మరింత అందంగా కనిపిస్తుంది. ఇవి వృక్ష సంపద వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఎగిరే పూవులుగా గుర్తింపు పొందిన సీతాకోక చిలుకల ఉనికి సౌభాగ్యానికి చిహ్నం, స్వచ్ఛతకు ప్రతీక, పచ్చదనానికి సాక్షి సంతకం!

పపంచవ్యాప్తంగా 2,800 సీతాకోక జాతులు ఉన్నాయని శాస్త్రవేత్తల అంచనా. ఇందులో 80 శాతం జాతులు వృక్ష సంపదపై, మొక్కలపై ఆధారపడి జీవితాన్ని గడుపుతాయి. అయితే, సీతాకోక చిలుకలు సమశీతల మండలంలోనే అధికంగా జీవిస్తాయి. అలాగే ఉష్ణ మండలంలోని కొన్ని చోట్ల సైతం వీటి సంచారం ఉంటుంది. 200 మిలియన్ సంవత్సరాల క్రితం.. భూమిపై వృక్ష సంపద ఆవిర్భవించినప్పుడే సీతాకోక చిలుకలు సైతం అవతరించినట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఎన్ని సీతాకోక చిలుకల జాతులు ఉంటే.. అంత వృక్ష సంపద అభివృద్ధి జరుగుతున్నట్టు! సీతాకోకలు అన్ని రకాల చెట్లపైనా గుడ్లు పెట్టవు, తమకు లవణాలను, మకరందాన్ని ఇచ్చే వృక్షాలపై మాత్రమే.. అదీ సమశీతల వాతావరణం ఉన్నప్పుడే గుడ్లు పెట్టి సంతానాన్ని వృద్ధి చేసుకుంటాయి. ఏ తల్లి దండ్రులైనా తమ పిల్లలు కాలుష్యపు జాడలేని వాతావరణంలో పుట్టి పెరగాలనే కదా కోరుకుంటారు! సీతాకోకమ్మ ఆశా అదే! కొన్నిరకాల వృక్షాలపై, కొన్ని జాతుల సీతాకోక చిలుకలే సంచరిస్తాయి. వాటి జీవితంలో చాలా క్రమశిక్షణ ఉంటుంది.

సీతాకోక చిలుకలు వృక్ష ఫలదీకరణలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒక పూవుమీది నుంచి మరో పూవుపైకి వాలుతూ ఉంటాయి. దీని వల్ల పరాగ సంపర్కం జరుగుతుంది. ఫలితంగా, పూలు ఫలదీకరణ చెంది కమ్మని ఫలాలను ఇస్తాయి. సీతాకోక చిలుకలు కనుక పూలపై వాలి పరాగ సంపర్కం చేయకపోతే, వృక్ష సంపద నశించిపోతుంది. ఈ లెక్కన జీవ, వృక్ష పరిణామంలో సీతాకోకచిలుకల పాత్ర అత్యంత కీలకమైంది. అనేక జీవుల్లానే.. సీతాకోక చిలుకలు సైతం వలస వెళ్తాయి. ఉత్తర అమెరికా ఖండం నుంచి దక్షిణ అమెరికా ఖండానికి, ఆపైన యూరప్‌కు సైతం వీటి ప్రయాణాలు జరుగుతాయనీ, అలాగే దక్షిణ ఆసియా ఖండం వైపుగానూ వలసలు ఉంటాయనీ నిపుణులు పేర్కొంటున్నారు. ఆ ప్రయాణం నాలుగు వేల కిలోమీటర్ల వరకూ సాగుతుందనీ తొమ్మిది తరాల వరకూ వీటి గమనం ఉంటుందనీ.. వలస ఆరంభించిన సీతాకోక చిలుకలు చనిపోయినా, మిగిలినవి ఆ యాత్రను పూర్తి చేస్తాయనీ పరిశోధకులు గుర్తించారు.

# 50 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ

### గిరి పుత్రులకు అండగా ప్రభా చిల్డ్రన్ హోమ్



విశాఖపట్నం: ఆర్తులకు మనసున్న మారాజులు అండగా నిలుస్తున్నారు. సేవా భావంతో స్వచ్ఛందంగా ముందుకొస్తూ... పేద కుటుంబాలకు నిత్యావసర సరకులు, కూరగాయలు అందజేస్తున్నారు. కరోనా కారణంగా ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న గిరిపుత్రులను ఆపదకాలంలో మేమున్నామంటూ ముందుకొచ్చి సాయమందించి ప్రభా చిల్డ్రన్ హోమ్, బ్రో సంస్థలు తమ ఉదారతను చాటుకున్నారు. అనంతగిరి మండలంలోని కటిక, బొర్రా గ్రామాలలోని సుమారు 250 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ బ్యాట్మింటన్ క్రీడాకారిణి,ప్రభ చిల్డ్రన్ హోమ్ బ్రాండ్ అంబాసిడర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ,అరకు ఎంపీ భర్త ,వైసీపీ నాయకులు శివప్రసాద్ పాల్గొన్నారు.పెద్దిశెట్టి ఉషశ్రీ మాట్లాడుతూ ఈ సందర్భంగా పేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కరోనా కారణంగా గిరిజన ప్రాంతాలలోని ప్రజలు ఉపాధి కోల్పోయి తీవ్ర కాష్టాయేలు పడుతున్నారని అన్నారు. వీరిని ఆదుకొనేందుకు ముందుకు వచ్చిన ప్రభా చిల్డ్రన్ హోమ్, బ్రో సంస్థలను అభినందించారు. భవిష్యత్ లో తమ సంస్థ నుంచి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభా చిల్డ్రన్ హోమ్ ఫౌండర్ తాటి ప్రభాకర్, బ్రో సంస్థ అధ్యక్షుడు రవి,మాజీ సర్పంచ్ ప్రసన్న కుమార్ ,గంగాధర్ ,వైసీపీ నాయకులూ డానియల్ ,టీడీపీ నాయకులూ జన్ని అప్పారావు,ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో మెరుగైన ర్యాంకును సాధించాలి



విశాఖపట్నం : జివిఎంసి మూడవ జోన్ సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షణ్-2021 పై అవగాహణ సదస్సు నిర్వహించిన అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు మాట్లాడుతూ మెరుగైన ర్యాంకు సాధించడానికి అనుసరించే విధానాలు, పద్దతులపై శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ మేస్త్రీలు, శానిటరీ కార్యదర్శులుకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ల ముఖ్యంగా స్వచ్ఛ సర్వేక్షణ్ లో మంచి ర్యాంకు సాధించేందుకు గానూ ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్ల నిర్వహణ, పారిశుధ్యం, కాలువల నిర్వహణ తదితర అంశంలపై శిక్షణ ఇచ్చారు

. స్వచ్ఛ సర్వేక్షణ్ రంగంలో ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. జివిఎంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్-2021లో మొదటి ర్యాంకు సాధనకు గాను అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమలో జోనల్ కమిషనర్ బి. సన్యాసి నాయుడు, ప్రో ఎన్విరో సంస్థ ప్రతినిధి అశోక రెడ్డి, గ్రీన్ ఇనిషియేటివ్ సంస్థ ప్రతినిధి జగదీష్, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్: భాగ్యనగరం వర్షంలో తడిసి ముద్దయింది. హైదరాబాద్‌లోని పంజాగుట్ట, అమీర్‌పేట, ఖైరతాబాద్, సోమాజిగూడ, బేగంపేట, నాంపల్లి, అబిడ్స్, కోఠి, బేగంబజార్, ఎంజేమార్కెట్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, రాయదుర్గం, చార్మినార్, కాలాపత్తర్, పురానాపూల్, రాజేంద్రనగర్, అత్తాపూర్, మెహిదీపట్నం, శంషాబాద్, సికింద్రాబాద్, హబ్సిగూడ, ఉప్పల్, అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, సైదాబాద్, చంపాపేట, ఎల్బీ నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లపై వర్షపునీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అంబర్‌పేట అలీకేఫ్ వద్ద భారీ వర్షానికి వంతెనపైకి మూసీ వరదనీరు వచ్చి చేరింది. దీంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

# కవి సమయం

## స్నేహితుడు

నా స్నేహితుడు వరం  
మూడ్ ఎప్పుడూ గరం గరం  
గర్ల్‌ఫ్రెండ్‌తో ఆడుతుంటాడు సరసం  
చదువంటే విరసం  
నచ్చిన వంటకం పాయసం  
ఎప్పుడూ చెప్పించుకుంటాడు జోస్యం  
బలాదూర్ గా తిరగడం ఇష్టం  
తెస్తాడు ఇంటికెంతో కష్టం  
చేసిన ప్రతీ వ్యాపారంలో నష్టం  
ఏ పనికి వుండకూడదు ఇష్టం

...కవితా రచన  
సి.ప్రతాప్

# పంచాంగం

| | |
|---|---|
| మాసం : అధిక ఆశ్వయుజ; తిథి : అష్టమి ప.12.27; పునర్వసు రా.8.52; ఉ.వ.8.34ల 10.12; తె.వ.4.54ల. | శనివారం 10 -10-2020 |

**మేషం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహ కారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

**వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.

**మిథునం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం.

**కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

**సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

**కన్య** : భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

**వృశ్చికం** : నిరుద్యోగులకు బోగస్ ప్రకటనల పట్ల అప్రమత్తత అవసరం. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ప్రకటన మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

**ధనుస్సు** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. కొత్త ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. విలువైన వస్తువులపై దృష్టి సారిస్తారు. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం ఆర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు.

**మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభా కాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

**కుంభం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగుమతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసివస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

**మీనం** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపిం చాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహిం చడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహం చేశాడు. రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానా చరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాదిగా-దృఢవ్రతుడిగా -సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ- భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది. వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి. మనుష్య మాత్రులందు ఇవి కన పడవు. ఇట్టి సుగుణ సంపత్తి కలవాడు.



# చదువే మనిషికి మూలం.. ప్రభుత్వ విప్ బూడి

**- కేజీబీవీలో జగనన్న విద్యా కానుకలు పంపిణీ**




దేవరాపల్లి : చదువే మనిషికి మూలమని మాడుగుల శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని రైవాడ పంచాయతీ శివారు బేతపూడి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్యా కానుకలు పంపిణీ చేశారు. స్థానిక విద్యాలయం ప్రత్యేక అధికారి ఎం. విజయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బూడి మాట్లాడుతూ, ప్రపంచంతో పోటీ పడే పరిస్థితి మన పేద పిల్లలకు రావాలన్నారు. పిల్లలను గొప్పగా చదివించాలనే తల్లిదండ్రులు భావిస్తారని.. స్కూళ్లలో డ్రాప్ అవుట్స్‌పై గత ప్రభుత్వం ఆలోచించలేదని.. ఇంగ్లీషు మీడియం చదవాలంటే ఆర్థిక భారంగా మారిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అందుకే పేదలకు మంచి విద్యాప్రమాణాలు అందించాలనే అంగన్‌వాడి నుంచి ఉన్నతవిద్య వరకు విప్లవాత్మక మార్పులు జగనన్న ప్రభుత్వం చేపట్టిందని.. నాడు - నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్లల్లో రూపురేఖలు మారుతున్నాయి అన్నారు. బడికి వెళ్లే పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు గోరుముద్ద పథకం తీసుకొచ్చారని.. ఒకటి నంచి టెన్త్ వరకు ప్రతి విద్యార్థికి విద్యాకానుక అందిస్తున్నారని. ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థి చదువుకోవాలి.. ఉద్యోగం ఇచ్చేందుకు ప్రపంచమంతా మన దగ్గరకు రావాలన్నారు. పేదవాడి తలరాతలు మార్చాలని 8 ప్రధాన పథకాలు ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారు.. అమ్మఒడి పథకం ద్వారా రూ.15 వేలను ప్రతి తల్లి అకౌంట్‌లో వేస్తున్నారని. రాష్ట్ర వ్యాప్తంగా 43 లక్షల మంది విద్యార్థులకు రూ.650 కోట్ల విలువైన జగనన్న విద్యా కానుక కిట్టులు ప్రభుత్వం అందజేస్తుందని. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఒక్కో విద్యార్థికి 3 జతల యూనిఫాం, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, పాఠ్య పుస్తకాలు, 1 నుంచి 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వర్క్ బుక్స్.. 6 నుంచి 10 వతరగతి చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగుతో పాటు 'స్టూడెంట్ కిట్' గా అందజేస్తున్నారు.

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తొలిసారిగా ఏపీ ప్రభుత్వం వర్క్ బుక్స్ కూడా అందజేస్తోంది. వీటితో పాటు యూనిఫాం కుట్టుకూలీ డబ్బు కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా తల్లుల అకౌంట్‌లో జమ చేయనున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి సి.హెచ్ రవీంద్రబాబు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు, కర్రీ సత్యం, డాక్టర్ వరదపు రెడ్డి సింహాచలంనాయుడు, మాజీ సర్పంచ్ చల్లా కృష్ణవేణి, చల్లా తాతయ్యలు, ఉర్రుకల అప్పారావు, కె.వి.రమణ, మ్నొల్లి కృష్ణమూర్తి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమీక్షా సమావేశం




విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర నియోజకవర్గాల వారీగా 98 వార్డులు మరియు 8 మండలాల నాయకులు కార్యకర్తలు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.రవీంద్ర మాట్లాడుతూ సోము వీర్రాజు బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా భాద్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో బీజేపీ బలోపేతం కోసం పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించారని, ఈ క్రమంలో భాగంగా వార్డు అధ్యక్షులందరిని త్వరగా వార్డు కమిటీలు, పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లను తయారు చేయాలని తెలిపారు. ప్రతి వార్డులోనూ పోలింగ్ బూత్ స్థాయిలో కార్య కర్తలు నిర్మాణం జరిగితే పార్టీ బలోపేతమవుతుందని, క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు క్రియాశీలకంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్, వార్డు ఇంఛార్జిలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డి జెఏసి విస్తృతస్థాయి సమీక్షా సమావేశంలో

# పలు కీలక అంశాలపై ఆమోద తీర్మానం



విశాఖసిటీ : జాతీయ రెడ్డి జెఏసి (ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సంఘం) అధ్యక్షులు మారం బాలబ్రహ్మారెడ్డి వారి సారధ్యంలో జాతీయ రెడ్డి జెఏసి ఆర్గనైజింగ్ సెక్రటరీ సమీకరణలతో, రాష్ట్ర జెఏసి అధ్యక్షులు ఉమ్మిడి రెడ్డి మైసురారెడ్డి సమక్షంలో సుజాతనగర్ ఆర్‌కె ఫంక్షన్ వాల్స్ అధినేత (రాష్ట్ర రెడ్డి జెఏసి సేవాదళ్ అధ్యక్షులు) బెజ్జం కృష్ణారెడ్డి వార్ల కల్యాణ మండపం ప్రాంగణంలో కార్యవర్గ, కార్య నిర్వహణ, విశాఖ జిల్లా రెడ్డి జెఏసి విస్తృతస్థాయి సమీక్షా సమావేశంలో పలు కీలక ఈ క్రింది అంశములపై ఆమోద తీర్మానము చేయడం జరిగినది.

1. గ్రామస్థాయి నుండి జల్లాస్థాయి వరకు ఉచిత మెంబర్ షిప్ చేరుటకై !
2. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్ట ప్రణాళిక ప్రవేశ పెట్టుటకై!
3. రెడ్డి సపరివార కుటుంబ సభ్యులకు స్థిర నివాసము, గృహ సముదాయంనకు స్థల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వంనక నివేదక సమర్పించుటకై!
4. రెడ్డి కార్పొరేషన్ లేదా 10శాతం ఇడబ్ల్యూఎస్ తక్షణమే అమలు పరుచటకై!
5. వివిధ కేటగిరిలో ఉన్న వ్యవసాయ/న్యాయ/వైద్య/సైనిక/ఉద్యోగ/ వ్యాపార/రాజకీయ/సాంఘీక/సాంస్కృతిక అంశాలపై అర్హులైన వారికి చేయూత ఇచ్చుటకై!

పై కార్యక్రమం...

ప్రస్తుత కరోనా పరిస్థితులలో వ్యక్తిగత దూరం పాటిస్తూ, శానిటైజర్, మాస్కులు ధరిస్తూ మాజీ సైనికుడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పర్యవేక్షణలో క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా నిర్వహించుటకు విశాఖపట్నం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొయ్య అప్పలరాములు రెడ్డి సహకార, సన్మాన, సత్కారముల నిర్వాణ ప్రణాళిక రూపదర్శికత, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.గుడ్ల కృష్ణరెడ్డి ఏయూ, అనేక గ్రామపెద్దలు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వహణ మహిళలు పాల్గొని జయప్రదం గావించారు.

# తాండవకు తగ్గని వరద ఉధృతి

నాతవరం : తాండవ జలాశయంలోకి చేరుతున్న వరద నీటిని స్పిల్‌వే గేట్ల ద్వారా నదిలోకి విడుదల చేస్తున్నారు. జలాశయ ప్రమాదస్థాయి నీటిమట్టం 380 అడుగులు కాగా ప్రస్తుతం 379.4 అడుగులు ఉంది. ఎగువున కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులో భారీగా వరద నీరు చేరుతోందని అధికారులు తెలిపారు. జలాశయం నుంచి పంట కాలువలకు రోజుకు 650 క్యూసెక్కులు, స్పిల్‌వే గేట్ల ద్వారా తాండవ నదిలోకి 1250 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం ప్రమాద స్థాయిని తగ్గించేందుకు నీరు విడుదల చేయడం వల్ల తాండవ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. చమ్మచింత, చిక్కుడుపాలెం, గుమ్మడుగొండ ప్రాంతాల్లో మాత్రమే నదిపై వంతెనలు ఉన్నాయి. నదికి ఇరువైపులా వేలాది ఎకరాలు పంట భూములు ఉన్నాయి. వీటికి చేరుకునేందుకు రైతులు నదిలోంచి రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో నది ఉధృతంగా ప్రవహించడంతో పొలాలకు చేరుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు.

ఈ సందర్భంగా తాండవ ప్రాజెక్టు డిఈ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ తాండవ నీటిమట్టం ప్రమాదస్థాయి నుంచి తగ్గే వరకు స్పిల్‌వే గేట్ల ద్వారా నీరు విడుదల కొనసాగిస్తామన్నారు. నది పరిసర గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని ఆయన కోరారు.

# జగనన్న విద్యాకానుక ప్రారంభం

**ముఖ్య అతిథిగా 77వవార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి**



పరవాడ : పెందుర్తి నియోజకవర్గము 77వ వార్డు ఇస్లాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగనన్న విద్యా కానుక కార్య క్రమన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 77వ వార్డు వైస్సార్ సీపీ కార్పొరేటర్ అభ్యర్థి బట్టు సన్యాసిరావు హజరై అయన చేతులు మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.రెడ్డి, దావూద్, కె.అప్పారావు, ఆన్సర్ వాలి, స్కూల్ ఛైర్మన్ మదీన్ వాలీ,స్కూల్ హెచ్ ఎమ్ అప్పలరాజు, టీచర్లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

# గృహకార్మికుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ధరణి సంస్థ ప్రతినిధి బి.హరి**



విశాఖపట్నం : గృహ కార్మికుల్ని రాష్ట్ర ప్రభు త్వం ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని ధరణి సంస్థ ప్రతినిధి బి.హరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీతంపేటలో గృహకార్మికుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ పలు స్వచ్ఛంధ సంస్థలు రూపొం దించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మికసంస్థ 189 సవరణ చేసి గృహకార్మికుల్ని కూడా ఇతర కార్మికుల వలే గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో పనులు లేక గృహ కార్మికులు తీవ్ర అవస్థలు పడ్డారని కావున ప్రభుత్వం వెంటనే గృహకార్మికులకు కూడా ఆర్థిక సహాయం అందించి, ఆదుకోవాలని సూచించారు. ఏక్షన్ ఎయిడ్ ప్రతినిధి ఇందుమతి మాట్లాడుతూ భవన కార్మికులకు వర్తింపు చేస్తున్న సదుపాయాలు గృహ కార్మికులకు వర్తింపు జేయాలని కోరారు.

ఈ సందర్భంగా గృహకార్మికుల పోస్టర్ ను గృహకార్మికురాలు రాములమ్మ తో ఆవిష్కరింప జేశారు. కార్య క్రమంలో ధరణి సభ్యులు రాంబాబు గృహ కార్మికుల ఉత్సా హంగా పాల్గొన్నారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీహోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువై యున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వ హించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం,అమ్మవారికి మూల, మంత్ర జపములు, సప్తపతి పారాయ ణములు నిర్వహించారు. 11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను చల్లపల్లి ప్రసాద్ శర్మ,కొంపెల్ల మూర్తి, కూచిబొట్ల ప్రసాద్, చిట్టెం నగేష్, చిట్టెం వాసు మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కర్రా.శ్రీనివాస్ ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్థ ప్రసాదములు అందజేశారు.

## సింగవరం గ్రామానికి

# మంచినీటి కష్టాలు తీరేది ఎప్పుడో?

**- స్థానిక మహిళలు డిమాండ్**



అనంతగిరి : గరుగుబిల్లి పంచాయతీ సింగవరం గ్రామం లో తీరని మంచినీటి కష్టాలు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మంచినీరు ట్యాంకు నిర్మించారు కానీ వీధి కుళాయిలు కలెక్షన్ మరిచారని తెలిపారు అలాగే అరకొరగా పనులు చేసి చేతులెత్తేసారని వివరించారు ప్రస్తుతం సుమారు 300 మీటర్లు దూరంలో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద ఒకటే కుళాయి ఉండగా గ్రామస్తులంతా ఆ కులాయి వద్ద గందరగోళంగా మంచినీరు పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు మంచినీరు ట్యాంకు కూడా బ్లీచింగ్ తో శుభ్రపరచటం లేదని తెలిపారు ఇటువంటి మంచి నీరు త్రాగడం వల్ల డయేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు గురవుతున్నామని ఆవేదన చెందారు.అలాగే ఎంతోమంది అధికారులు వచ్చినా ఎంతో మంది రాజకీయ నాయకులు మారినా మా ఊరు సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని ఆవేదన చెందారు.

తక్షణమే అధికారులు స్పందించి మంచినీటి సమస్యలు తీర్చాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు,

# గొలుగొండలో తెగుళ్ల బెడద

గొలుగొండ అధిక వర్షాల కారణంగా వరి పంటకు తెగుళ్లు పొంచి ఉన్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు. ధారపాలెం, విప్పలపాలెం ఆయకట్టు దిగువున ఈ ఏడాది 1033 హెక్టార్లలో వరి సాగు చేపట్టారు. ప్రతీ రోజు వర్షాలు కురవడంతో తెగుళ్ల ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. అగ్గితెగులు వల్ల పంట సగం వరకు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షాల వల్ల పురుగు మందులు పిచికారీ చేసే అవకాశం లేదన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ని కొనసాగించాలని ధర్నా

## ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించగలరా అని ప్రశ్న?




నర్సీపట్నం : దళితులకు న్యాయం నాణ్యమైన విద్యను అందించాలని డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో స్థానిక అభివృద్ధి సెంటర్ వద్ద ధర్నా జరిగింది దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ డొక్క రాజబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం మీద కక్షతో ప్రస్తుత ప్రభుత్వం దళిత విద్యార్థులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. స్కూల్లో చదువుతున్న వేలాది మంది పిల్లలకు ఫీజులు నేటికీ చెల్లించలేదని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా విద్య ద్వారానే విజ్ఞానం విజ్ఞానం సంపద వస్తాయని అన్నారు నాణ్యమైన విద్య అందకుండా చేయడం చాలా దారుణం అన్నారు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కొనసాగించాలని డిమాండ్ చేశారు కార్యక్రమాల్లో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి యమ్ అప్పలరాజు మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని జీవో ఇవ్వగలరా అని ప్రశ్నించారు నాతవరం మండలం నుండి అజయ్ బాబు ఏఐవైఎఫ్ నాయకులు రాధాకృష్ణ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫణీంద్ర పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# నీటి సమస్య వెంటనే పరిష్కరించాలి

## - రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి. అంజాద్ భాష



కడప : ఖలీల్ నగర్ 34 వ డివిజన్ లో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్ బి. అంజాద్బాష సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి వర్యులు 34వ డివిజన్ ఖలీల్ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వరదలు వచ్చి వాగులు వంకలు పొంగుతుంటే ఖలీల్ నగర్లో మంచినీటి సమస్య ఉందని ప్రజలు చెప్పడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈరోజు సాయంత్రం లోపల ఈ ప్రాంతంలో నీటి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కరెంటు సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్కో డీఈ కి సూచించారు. కడప నగరంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ భాస్కరరావు, ఏఈ అంజలి కుమార్, డి ఈ శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు దాసరి శివప్రసాద్, అజ్మతుల్లా, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాది డిఎస్ శైలజదేవి కి అభినందనలు



గాజువాక: ఏడో అధనపు జిల్లా సెషన్స్ కోర్టు కమ్ ప్రత్యేక మహిళా న్యాయస్థానం, అధనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా షిప్యార్డు పూర్వ విద్యార్థి,మహిళా న్యాయవాది డి. ఎస్. శైలజదేవి నియమితులైన సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. శుక్రవారం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 60వ వార్డ్ స్థానిక బర్మా కాలనీ లో ఉన్న ఆమె నివాసంలో నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ - న్యూఢిల్లీ జాతీయ అధ్యక్షులు గురుదేవ్ జీ స్థానిక సోషల్ జస్టిస్ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న దాడులు, వివక్షతలను రూపుమాపేందుకు కృషి చేయాలని, అందుకు తమ సంస్థ ఎల్లవేళలా వెన్నంటి ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది భీమారావు, సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. ఎస్. కుమార్, మహిళా నాయకురాలు రౌతు రాధా, పిఠాపురం రవికుమార్, సైదా సుదర్శన్, నూక రెడ్డి ఉమాపతి, నేషనల్ అవార్డు గ్రహీత యు.వి.రావు, స్నేక్ క్యాచర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యాకానుక పంపిణీ



భీమునిపట్నం : జీవిఎం సి భీమిలి జోన్ 2వ వార్డు చిల్లపేట స్కూల్ లో కార్పొరేట్ అభ్యర్థిని శిల్లా సరళా రాణి కరుణాకర్ రెడ్డి మరియు చిల్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. సందర్భంగా శిల్లా సరళా రాణి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య విధానం లో విప్లాత్మకమైన మార్పులు చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తూ, రాష్ట్రం లో చదువుకొనే ప్రతీ విద్యార్థి ఆర్థికంగా అండగా నిలవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సరగడ శివాంజేనేయ, మునకల ఆదినారాయణ , చిల్ల సూరి నరసయ్య రెడ్డి , జీరు చంద్ర రెడ్డి ,చిల్ల అప్పల రెడ్డి , దెక్కతి శ్రీను ,చిల్ల ఆది తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 11న జ్యూట్ గ్రామాలలో పాదయాత్ర

భీమునిపట్నం : చిట్టివలస జూట్ మిల్ కార్మికులకు చట్టప్రకారం ఏడు లక్షల 50 వేల రూపాయలు చెల్లించాలని జ్యూట్ పరిశ్రమని కాపాడాలని ఆరు వేల మందికి ఉపాధి కల్పించాలని మెకానికల్ అండ్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో టిడిపి జనసేన లాకౌట్ బాధితుల సంఘం మద్దతుతో ఈ నెల11వ తారీఖు జ్యూట్ గ్రామాలు పాదయాత్రని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం తగరపు వలస సిఐటియు ఆఫీసులో గోడపత్రికను ఆర్ ఎస్ ఎన్ మూర్తి, ఎస్ అప్పలనాయుడు, రవ్వ నర్సింగరావు లు ఆవిష్కరణ చేశారు. ఇందులో మాజీ కౌన్సిలర్ అప్పలనాయుడు , మట్టా వెంకట్రావు ,అప్పల రాజు , తదితరులు పాల్గొన్నారు.

# పేదవిద్యార్థుల సంక్షేమానికి వైసీపీ పెద్దపీట

### జగనన్న విద్యాకానుక పంపిణీలో బొందిలి



పరవాడ : పేదవిద్యార్థుల సంక్షేమానికి వైసిపి పెద్దపీట వేస్తుందిఅని వైసిపి మండల ఉపాధ్యక్షులు బొంది అచ్చిబాబు అన్నారు. శుక్రవారము జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న విద్యా కానుక పథకంలో భాగంగాముత్యాలమ్మపాలెం పంచాయతీ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్కూల్ పిల్లలు, తల్లులకు బొంది అచ్చిబాబు(వైస్సార్సీపీ పరవాడ మండల ఉపాధ్యక్షులు) వారి చేతులు మీదుగా విద్యా కానుక కిట్లు పంపిణీ చేసారు. అనంతరము అయన మాట్లడుతూ నిరుపేద విద్యార్థుల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వము పెద్దపీట వేస్తుంది అన్నారు. యొక్క కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్స్, స్కూల్ కమిటీ సభ్యులు,స్కూల్ చైర్మన్ సూరాడ ముత్యాలమ్మ, వైస్ ఛైర్మన్ సూరాడ అమర్, ఎంపిటిసి అభ్యర్థి అర్జిల్లి దేవిమరియురవి, సూరాడ చిన మసేను, సూరాడ మసేను(స్పీడ్), అర్జిల్లి మసేను, సూరాడ మసేను, మూస కొండబాబు, అర్జిల్లి నూకరాజు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో సేవలందిస్తా

## - ఆరోగ్యశాఖ జిల్లా శిక్షణ టీమ్స్ ప్రాజెక్టు అధికారిగా డాక్టర్ శంకరరావు బాధ్యతలు స్వీకరణ



విశాఖపట్నం: వైద్య ఆరోగ్య శాఖ జిల్లా శిక్షణ టీమ్స్ ప్రాజెక్ట్ అధికారిగా (పీఓడీటీటీ) డాక్టర్ ఎం. శంకర్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ పోస్ట్ లో వున్న డాక్టర్ సూర్యనారాయణ ఇటీవల డీఎం హెచ్ఓ గా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ఖాళీ అయిన స్థానంలోకి డాక్టర్ శంకర్ రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే అయన బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా, నెల్లూరు పీఓడీటీటీ గా, కేజీహెచ్ సీఎస్ ఆర్ఎంఓ గా, అరకు సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గా, జీవీఎంసి జోన్ 3 హెల్త్ ఆఫీసర్ గా పనిచేసారు. ఈ సందర్బంగా డాక్టర్ శంకర్ రావు మాటాడుతూ వైద్య సిబ్బందికి వృత్తిపరంగా మంచి నైపుణ్యం పెంచేలా శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తి తో సేవలను అందిస్ధానన్నారు.

# కేంద్రమంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్ మృతి బీజేపీ పార్టీకి తీరని లోటు



భీమునిపట్నం : బి జే పి కేంద్ర మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ మృతి పార్టీ కి తీరని లోటనీ భీమిలీ బీజేపీ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సత్తరవు వాయునందనరావు అన్నారు.స్థానిక బిజెపి కార్యాలయంలో రామ్ విలాస్ పాశ్వాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆశయాలకు, ఆశయసాధనకు ఎంతో కృషి చేశారని ఆయనని కోల్పోవడం పార్టీకి తీరని లోటనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో 3 వార్డు ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహిత్ కుమార్, ముమ్మడిశెట్టి సునీల్, రాజేంద్ర ప్రసాద్, కె.రాజారావు, పళ్ళ భరత్ కుమార్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేషనల్ ట్రస్ట్ బుక్ రద్దు పై నిరసన

భీమునిపట్నం : ఆనందపురం మండలం వేముల జంక్షన్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఎన్పిఆర్డి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 1999 నాటి నేషనల్ బుక్ ట్రస్ట్ రద్దు నిర్ణయం పై శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి ఉద్దేశించిన నేషనల్ ట్రస్ట్ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంది ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తగరపువలస ఎన్ ఎన్ ఇ న్యూస్ అలాగే వికలాంగుల చట్టం 2016 అన్ని రాష్ట్రాల్లో పటిష్టంగా అమలు చేసేలా రాష్ట్రాలు ఆదేశించాలని కోరారు. దీంతోపాటు వికలాంగులను 21 నుండి 10 కేటగిరీల్లో కుదించాలని దీనివల్ల చాలామంది నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు అన్ని రాష్ట్రాల్లో 4 శాతం రిజర్వేషన్ అమలు చేసినట్లు రాజకీయరంగంలో కూడా ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని దీని వల్ల రాష్ట్రంలోని సుమారు 30 లక్షల మంది వికలాంగులకు న్యాయం జరుగుతుందని జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు కోరాడ అప్పలస్వామి నాయుడు కోరారు ఈ కార్యక్రమంలో మండల జాతీయ కార్యదర్శి బోద రాంబాబు. భూస అప్పలరాజు, సభ్యులు వెంకటరావు, జగన్నాథం, తాత, అప్పల రాము పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు

# వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీ



భీమునిపట్నం : బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రాజేశ్వరి భీమిలి లో ఉన్న వసతి గృహాలను అకస్మిక తనిఖీ చేశారు. అనంతరంవసతి గృహాలలో కావలసిన, మరమత్తులు, సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారి వసంత కుమారి. హాస్టల్ వార్డెన్ లు పాల్గొన్నారు.

## సీకరి సన్యాసిదొర నిబద్ధత గల నాయకుడు

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అనంతగిరి: అరకు లోయ నియోజకవర్గం, పెదబయలు మండలం, తెలుగుదేశం పార్టీ మండల అధ్యకులు సీకరి సన్యాసిదొర వర్ధంతి కార్యక్రమానికి హాజరైన...

మాజీ మంత్రి శ్రావణ్ కుమార్, ఎస్ఈ, ఎస్టి కమిషన్ సభ్యులు అబ్రహం, జిల్లా ఎస్ టి సెల్ ప్రధాన కార్యదర్శి వంతాలనాగేశ్వరరావు, బాకూరు వెంకటరమణ, శెట్టి లక్ష్మణుడు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12న టేకు చెట్టు వేలం

శ్రీకాకుళం : పాతపట్నం సబ్ జైలు ఆవరణలో గల టేకు చెట్టును ఈ నెల 12వ తేదీన బహిరంగ వేలం వేయనున్నట్లు శ్రీకాకుళం సబ్ జైళ్ళ అధికారి బి.కృష్ణారావు శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. జైలు ఆవరణలో ప్రమాదకరంగా ఉన్నందను దానిని తొలగించుటకు జైళ్ళ శాఖ అధిపతి అనుమతించారని పేర్కొంటూ అటవీ శాఖ అధికారుల అంచనా ప్రకారం రూ.5.50 మీటర్ల పొడవు గల చెట్టుగా ఉందని ఆయన చెప్పారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరం కోస్తాంధ్రా రేంజ్ జైళ్ళ ఉప శాఖ అధికారి ఆధ్వర్యంలో బహిరంగ వేలాన్ని పాతపట్నం జైలు ఆవరణలో నిర్వహిస్తున్నామని వివరించారు. ఆసక్తిగల వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం సమయానికి ముందుగానే ధరావత్తు ధర రూ.9,200 పాతపట్నం సబ్ జైలు పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. వేలంలో దక్కించుకోని వారికి దరావతు సొమ్మును తిరిగి చెల్లించడం జరుగుతుందని, వేలంలో దక్కించుకున్న వ్యక్తి మొత్తం సొమ్ముతోపాటు జి.యస్.టిని చెల్లించి స్వాధీనం చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు సూపరింటెండెంట్, సబ్ జైలు, పాతపట్నం 9494633358, 9491160860., ఇన్ ఛార్జ్ జిల్లా సబ్ జైలు అధికారి 9494633327, 9440828285 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని ఆయన వివరించారు.

## రోడ్లు గోతులు - నిండు ప్రాణం బలి

- మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజాసంఘాలు డిమాండ్



అచ్యుతాపురం : రోడ్లు గోతులు పూడ్చక పోవడంతో ఒక నిండు ప్రాణం గాలిలో కలిసిపోయిందని స్థానికులు ఆరోపించారు. అచ్యుతాపురం నుండి గాజువాక వెళ్లే మార్గంలో అచ్యుతాపురంనకు కూతవేటు దూరంలో రోడ్లు పై ఏర్పడిన గోతులు పూడ్చకపోవడంతో ప్రమాదానికి గురై ధర్మిరెడ్డి రాజేష్ మృతి చెందాడని మృతిని కుటింబికులు , గ్రామస్తులు ఆరోపించారు.

శుక్రవారం అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలి వద్ద రాజేష్ మృతదేహంతో మృతిని కుటింబికులు, గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. స్థానికులు కథనం మేరకు రామన్నపాలెం గ్రామానికి చెందిన ధర్మిరెడ్డి రాజేష్ ఏపీఐఐసీ కి చెందిన అగ్నిమాపక వాహనంలో పనిచేస్తున్నాడు. విధులు ముగించు కొని ఇంటికి బైకుపై వస్తున్న రాజేష్ అచ్యుతాపురం, రామన్నపాలెం మార్గం మధ్యలో ఏర్పడిన గోతులు వలన ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడ్డాడు. అదే సమయంలో అటుగా వస్తున్న వాహనం మీద నుండి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ జి లక్ష్మ ణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టీడీపీ కార్యలయంలో రక్తదాన శిబిరం



కంచరపాలెం : తెలుగుదేశం పార్టీ నాయకులు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిలుపు మేరకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో విశాఖ 50. వ వార్డులో. మురళినగర్ నుండి సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో. మెగా రక్తదాన శిబిరం లో పాల్గొన్న టువంటి . జివిఎంసి 50. వ వార్డుకు చెందినటువంటి 15 మంది యువకులు మరియు కార్యకర్తలు రక్తదానం చేశారు అనంతరం వారికి వెలగపూడి రామకృష్ణబాబు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు 50 వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కార్పొరేటర్ సనపల వరప్రసాద్ కు .19 వ సారి రక్త దానం చేసినందుకు. ప్రత్యేక అభినందనలు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తెలిపారు. మరియు కార్యకర్తలకు. సనపల భాను ప్రకాష్ .మణిపురి శ్రీనివాసరావు .కంచరఅన్న . వరదరాజులు సనపల రామచంద్ర రావు .అజయ్.రాంబాబు .రమణ . నాగఅన్న .మదన్ .మరియు యువకులు లకు .అభినందనలు తెలియజేశారు.

## తప్పిన పెను ప్రమాదం...



కంచరపాలెం : మర్రిపాలెం బిఆర్టిఎస్ రహదారి కి అనుకొని ఉన్న భరత్ నగర్ వద్ద ఒక ఇంట్లో గ్యాస్ లీక్ మంటలు వ్యాపించాయి.

ఘటనకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి . భరత్ నగర్ వద్ద ఒక ఇంట్లో నివాసముంటున్న మహిళా శుక్రవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో వంట చేసేందుకు గ్యాస్ స్టౌ వెలిగించింది. ఈక్రమంలో గ్యాస్ సిలండర్ నుంచి వాసన రావటంతో అక్కడినుండి బయటకి పరుగుతీసింది. దీంతో ఒక్కసారిగా వంటగదిలో మంటలు వ్యాపించాయి . విషం తెలుసుకున్న ఎయిర్ పోర్టు జోన్ సి.ఐ ఉమకాంత్ ఘటన స్థలానికి చేరుకొని రక్షణ చర్యలు చేపట్టరూ అగ్నిమాపక సిబ్బందికి సంచారమివ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసారు .ప్రమాదంలో ప్రాణ నష్టం లేకపోవటంతో అంత ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద దాటికి ఇంట్లో ఎలక్ట్రానికి గృహొపకరణాలు అగ్నికి ఆహుతై 60 వేల రూపాయలవరకు ఆస్థి నష్టం వాటిలిందని మర్రిపాలెం అగ్నిమాపక అదికారి జి.ఎస్.కె రెడ్డి తెలిపారు.

## ఘనంగా బహుజనుల పోరాట యోధుడు కాన్షీరాం 14వ వర్ధంతి



ములగాడ : బహుజన రాజ్యాధికార సాధకుడు, బహుజనుల పోరాటయోధుడు, బహుజన నాయకుడు కాన్షీరాం 14 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. దళిత సైన్యం ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు చిన్నారావు, బీ.ఎస్.పి 62వ వార్డు అధ్యక్షులు అనపర్తి సైదా సుదర్శన్ మాట్లాడుతూ అంబెడ్కర్ ఆశయాలను కాన్షిరాం ఏవిదంగా ఉత్తరప్రదేశ్ లో బెహన్ జీ కుమారి మాయావతి రాజ్యాధికారంలో కుర్చోపెట్టారో అదే దిశలో ఎస్సి, ఎస్టీ, మైనారిటీ లు అందరం కలసి కట్టుగా ఉండి మన ఓటు మనకే వేసుకుంటే మనరాష్ట్రం లో రాజ్యాధికారంలో వచ్చి రాజ్యాంగం లో ఉన్న అన్ని హక్కులను అమలు పరచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రావడ అప్పారావు, అంబెడ్కర్ అవర్డు గ్రహీత .యు.వి.రావు,పెడమాట్ల తాతాజీ,పెడిరెడ్ల నానాజీ, ఆస్ట్రేలియా అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులపట్ల అప్రమత్తంగా వ్యవహరించండి



కంచరపాలెం : సీజన్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని జీవీఎంసీ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ శాస్త్రి అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 34 వ వార్డు పరిది సింహగిరి కోలని తదితర ప్రాంతల్లో శుక్రవారం స్థానిక ప్రజలకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ కేవలం మానవ నిర్లక్ష్యం వలనే సీజన్ వ్యాధుల బారీన పడుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు పరిస రాలు పరిశుభ్రతతో పాటుగా వ్యక్తి గత శుభ్రత పై దృష్టి సారించడం వలన మాత్రమే వ్యాదుల బారీన పడకుండా ఉండొచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు మలేరియ, డేంగ్యూ దోమలపై అప్రమత్తంగా వుండాలని చిన్నపాటి ఆరోగ్య సమస్య ఎదురైన తక్షణం వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం సీజన్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించి ఉన్న కరపత్రాలను స్థానికులకు అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ -4 సహాయ వైద్య అధికారి ఏ రాజేష్ వార్డు శనేటరి ఇనస్పెక్టర్ పారిశుద్య కార్మికులు ,స్థానికులు పాల్గొన్నారు.

## 'అజాతశత్రువు'కు.. అశ్రునివాళి

**స్వర్గీయ ద్రోణం' అడుగుజాడల్లో..నడుస్తూ..నిరుపేద కుటుంబాలకు.. బియ్యం బస్తాలు, నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేసిన..వివేకానంద సంస్థ...**



విశాఖపట్నం : "అజాతశత్రువు".."స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్" కు.. వివేకానంద సంస్థ.. అశ్రు నివాళులు" అర్పించింది. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ... నిరుపేద కుటుంబాలకు..బియ్యం బస్తాలు, నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేసింది.. వివేకానంద సంస్థలో.. స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ సంతాప సభ నిర్వహించారు.. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, సంస్థ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. నిరుపేదల గుండెల్లో ఆయన ఎప్పుడూ చిరంజీవిగానే ఉంటారని వ్యాఖ్యానించారు. ఆయన ఆదర్శాల సాధనకు మనమంతా శ్రమిద్దాం అని పిలుపునిచ్చారు. పేదల కోసం భారీ అన్నదానం కార్యక్రమం చేపట్టనున్నట్లు సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు తెలిపారు. డి. ఎస్, అగర్వాల్, చింతపల్లి పోతరాజు, బండారు గజపతి స్వామి, ఇల్ల రాజు, అల్లు మల్లు సోంబాబు, దూడ రాజు, పోలవరపు అప్పలకొండ, ఉమ్మిడి ఎల్లాజీ, ఉమా దేవి భవాని, నాగమణి, లక్ష్మి, రాజేశ్వరమ్మ, మహిళా సభ్యులు పాల్గొన్నారు.



35వ వార్డు రామకృష్ణ జంక్షన్ ఆకుకూరల వ్యాపారస్తులు నగర వైయస్సార్ సిపి అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ని కలిసి రామకృష్ణ రైతు బజార్ లో షాపులు కేటాయించమని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర వైఎస్ఆర్సీపీ కార్యదర్శి బొగ్గు శ్యామ్ ఆధ్వర్యంలో కూరల వ్యాపారస్తులు వంశీకృష్ణని కలిసి సమస్యలను వివరించడం జరిగింది.

## పొన్నాడ సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

శ్రీకాకుళం : పొన్నాడ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ జె నివాస్ శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయం నుండి అందుతున్న సేవలను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పోస్టర్లు, ఇతర సమాచారం, లబ్ధిదారుల జాబితాలు ప్రజల పరిశీలనకు ప్రదర్శించారా ? లేదా అని గమనించారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కోవిడ్ సందర్భంగా చేపట్టిన ఇంటింటి సర్వే విధానాన్ని పరిశీలించారు. సర్వేలో ఏ ఒక్కరిని విడిచి పెట్టలేదని తద్వారా కోవిడ్ లేకుండా నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ అన్నారు. వైరస్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని సూచిస్తూ అనారోగ్యం బారిన ఉన్నవారు ఏ ఒక్కరూ ఇంటివద్ద ఉండరాదని అన్నారు. వాలంటీర్ల, సిబ్బంది మంచి సేవలు అందిస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. వృత్తిలో మంచి సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు, బియ్యం కార్డు, పింఛను, ఆరోగ్యశ్రీ కార్డు అందించడంలో ఎటువంటి జాప్యం జరగ రాదని ఆయన ఆదేశించారు. ఈ నాలుగు అవసరాలకు ఎక్కువ మంది సచివాలయానికి వస్తారని వారికి మెరుగైన సేవలు అందించి పంపించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో సేవలు అందాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతి పథకానికి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన వారిని గుర్తించాలని అటువంటి జాబితాను సచివాలయం వద్ద ప్రదర్శించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. పథకాల అమలులో పారదర్శకత స్పష్టంగా ఉండాలని అదే ప్రభుత్వ విధానమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు వారి వద్దకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. సచివాలయాల ఏర్పాటు అందులో భాగమేనని అన్నారు. వర్షాభావ పరిస్థితుల రీత్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయుటకు విత్తనాలు సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. అందుకు రైతులు తమ పేర్లను సచివాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇ %--% క్రాప్ లో నమోదు వివరాలను సామాజిక తనిఖీ కోసం సచివాలయాల్లో జాబితాలను ప్రదర్శించడం జరుగుతుందని దానిలో పేర్లు ఉన్నదీ లేనిదీ రైతులు పరిశీలించాలని ఆయన సూచించారు. ఇ %--% క్రాప్ లో నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే పంటల బీమా తదితర సౌకర్యాలు పొందగలరని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత 20 సంవత్సరాలుగా రేషన్ కార్డులేని పొన్నాడ గ్రామానికి చెందిన కారిగి చిన్నమ్మడుకు అర గంటలో బియ్యం కార్డు జారీ చేసి అందించారు.

## ట్రీట్మెంట్ ప్లాంట్ పనులు పరిశీలించిన మున్సిపల్ శాఖామాత్యులు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖమాత్యులు బొత్స సత్యనారాయణ, విశాఖపట్నం లోక్ సభ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ కార్పొరేషన్ కు సంబంధించి నరవ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న 108ఎం.ఎల్.డి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులు విశాఖపట్నం లోక్ సభ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, పెందుర్తి శాసన సభ్యులు ఎ.అదీప్ రాజ్, జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి ఇంజినీరింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. తదుపరి, ప్లాంట్ పనులు పరిశీలిస్తూ ప్యాకేజ్- నకు సంబందించిన పనులు నిర్ణీతకాలం అక్టోబర్-2021లో పూర్తిచేసి, శుద్ధి చేసిన జలాల్ని హెచ్.పి.సి.ఎల్, ఆర్.ఐ.ఎన్.ఎల్. కు అందించాలన్నారు. ప్రాజెక్టు-కు సంబంధించి పనులు, 2022 ఆగస్టు నాటికి పూర్తిచేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఇతర అవసరాలు ఉంటే, తన దృష్టికి తేవాలని మంత్రివర్యులు కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన తో పాటూ, లోకసభ విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, పెందుర్తి శాసన సభ్యులు ఎ. అదీప్ రాజ్, కార్పోరేషన్ ప్రధాన ఇంజినీర్ ఎం. వెంకటేశ్వర రావు, పర్యవేక్షక ఇంజినీర్లు వినయకుమార్, గణేష్ బాబు, వేణుగోపాల రావు ఇతర ఇంజినీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్‌కు నోబెల్ శాంతి బహుమతి

హైదరాబాద్: నోబెల్ కమిటీ ఇవాళ శాంతి బహుమతిని ప్రకటించింది. వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్‌కు నోబెల్ శాంతి పురస్కారం దక్కింది. స్టాక్‌హోమ్‌లో జరిగిన కార్యక్రమంలో నోబెల్ కమిటీ ఈ విషయాన్ని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో డబ్ల్యూఎఫ్‌పీ ప్రపంచ వ్యాప్తంగా ఆకలి చావుల నివారణకు ప్రయత్నించింది. అంతర్ యుద్ధంతో రగులుతున్న ప్రాంతాల్లో శాంతి నెలకొల్పేందుకు వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ ఎంతో దోహదపడినట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. యుద్ధ ప్రాంతాల్లో ఆకలిని ఆయుధంగా మార్చుకుని శాంతిని స్థాపించినట్లు కమిటీ చెప్పింది. మానవాళిని పీడిస్తున్న ఆకలి సమస్యను పరిష్కరించేందుకు వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ అతిపెద్ద కార్యక్రమాన్ని చేపట్టినట్లు నోబెల్ కమిటీ పేర్కొన్నది. 2019లో 88 దేశాల్లో ఆకలితో అలమటిస్తున్న సుమారు వంద మిలియన్ల మందికి ఆహారాన్ని అందించినట్లు నోబెల్ కమిటీ ప్రశంసించింది.

కరోనా వైరస్ మహమ్మారి వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆకలి సమస్యలు పెరిగినట్లు కమిటీ పేర్కొన్నది. అయితే ఇటువంటి విపత్కర సమయంలో డబ్ల్యూఎఫ్‌పీ తన సామర్థ్యాన్ని పెంచి సేవలను అందించినట్లు కమిటీ వెల్లడించింది. శాంతి స్థాపన కోసం ఫుడ్ సెక్యూర్టీ కీలకమైందని వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ నిరూపించినట్లు నోబెల్ కమిటీ అభిప్రాయపడింది. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలను కూడా ఈ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యులను చేసేందుకు డబ్ల్యూఎఫ్‌పీ ప్రయత్నించినట్లు నోబెల్ కమిటీ పేర్కొన్నది.

కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ రానంత వరకు .. ఆ గందరగోళం నుంచి బయటపడేందుకు ఆహారమే అద్భుమైన మందు అని కమిటీ అభిప్రాయపడింది.

## నిర్మాణంలో ఉన్న వంతెనలు, అప్రోచ్ రోడ్స్ పనులు వేగవంతం చేయాలి

### రాష్ట్రవ్యాప్తంగా మరమ్మతు పనులకు రూ.2168 కోట్లు



అమరావతి: రోడ్లు రహదారుల నిర్వహణ పక్కాగా ఉండాలని సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే అన్ని చోట్ల అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. రోడ్లు, భవనాల శాఖతో క్యాంపు కార్యాలయంలో సీఎం శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి శంకరనారాయణ , ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబుతో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. వాహనాల రద్దీని బట్టి ప్రాధాన్యత ఇస్తూ రహదారులను బాగు చేయాలని పేర్కొన్నారు. వంతెనలు, అప్రోచ్ రహదారులు, ఆర్‌ఓబీలు వెంటనే పూర్తి చేయాలన్నారు. వీలైనంత త్వరగా ఆయా రహదారులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీలలో కూడా రహదారుల విస్తరణ చేపట్టాలని, రాష్ట్ర రహదారులు, జిల్లాలలో ముఖ్య రహదారుల మరమ్మతు పనులకు అవసరమైన నిధులు 2168 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

అమరావతి: ఉత్తర అండమాన్ సముద్రం దాని పరిసర ప్రాంతం, తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ వెల్లడించింది. 24 గంటల్లో అల్పపీడనం వాయుగుండంగా బలపడనుందని పేర్కొంది. వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా పయనించి ఆదివారం సాయంత్రంలోగా తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో ఈ రోజు అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

శనివారం అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు, ఆదివారం పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. తీరం వెంబడి గంటకు 45-55 కి.మీ వేగంతో గాలుల వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని పేర్కొంది. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని.. తీరప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ కమిషనర్ కె. కన్నబాబు హెచ్చరించారు.

## ఏపీలో తొలి పైలెట్ శిక్షణా కేంద్రం

### కర్నూలు ఎయిర్‌పోర్టులో ఏర్పాటు చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి: రాష్ట్రంలో తొలి పైలెట్ శిక్షణా కేంద్రం కర్నూలులో ఏర్పాటు కానుంది. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హైదరాబాద్, బెంగళూరు ఎయిర్‌పోర్టులకు దగ్గరగా ఉండటం, కర్నూలు ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి రానుండటంతో ఇక్కడ పైలెట్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు రాష్ట్ర ప్రభుత్వ ఏవియేషన్ సలహాదారు, ఏపీ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) ఎండీ వి.ఎన్.భరత్‌రెడ్డి తెలిపారు. ఈ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు మూడు సంస్థలు ముందుకొచ్చినట్లు తెలిపారు. త్వరలోనే ఈ కేంద్రానికి సంబంధించి ఫైనాన్షియల్ బిడ్లు పిలవనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణా కేంద్రానికి సంబంధించిన మౌలిక వసతులను ఆ సంస్థే సమకూర్చుకోవాలని, కర్నూలు ఎయిర్‌పోర్ట్ ల్యాండ్‌ను వినియోగించుకున్నందుకు ఏపీఏడీసీఎల్‌కు అద్దె చెల్లించాల్సి ఉంటుందన్నారు. కేంద్ర పౌర విమానయాన సంస్థ నుంచి అనుమతులు వస్తే కర్నూలు ఎయిర్‌పోర్టును విజయదశమికి అందుబాటులోకి తీసుకువస్తాం. కర్నూలు నుంచి ఉడాన్ పథకం కింద చౌక విమాన సర్వీసులు నడపడానికి ట్రూజెట్ మూడు రూట్లు దక్కించుకుంది. కర్నూలు నుంచి విజయవాడ, విశాఖ, బెంగళూరు నగరాలకు విమాన సర్వీసులు నడపనుంది. ప్రస్తుతం పగటి పూట మాత్రమే విమానాలు నడుపుతారు. రెండవ దశలో రాత్రి వేళ కూడా సర్వీసులు ప్రారంభిస్తారు.

## చోళన్ సోషల్ సర్వీస్ అవార్డును పొందిన డిఎస్‌పి పి.శ్రీనివాసు



విశాఖ రూరల్ : పి.శ్రీనివాసురావు(డి.ఎస్.పి ఎస్సీ,ఎస్టీ, సెల్)కోవిడ్ ఫ్రంట్ లైన్ వారియర్స్ గా లాక్ డౌన్ సమయంలో విశాఖపట్నం జిల్లాలో కోవిడ్ వైరస్ పాజిటివ్ కేసులు నమోదు అయిన ప్రాంతాలైన నర్సీపట్నం, కోమటివీధి, పాయకరావుపేట, కసింకోట, అనకాపల్లిలలో రెడ్ జోన్ లలో ఉన్న ప్రజలతో మమేకమై వారికి అవసరమైన నిత్యావసరాలు వారికి చేరే విధంగా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా కోవిడ్ వైరస్ వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజలకు తగు సూచనలు చేస్తూ భౌతిక దూరం పాటించడం,మాస్కులు ధరించడం వ్యక్తిగత పరిశుభ్రత ప్రభుత్వం జారీ చేసే వైద్య బులిటెన్లను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేసేవారు.వలస కార్మికులకు దుస్తులు, భోజనాలు,మొదలైనవి సమకూర్చారు. పాయకరావుపేటలో లాక్ డౌన్ సమయంలో అంతర్ జిల్లా సరిహద్దు అయిన ఎన్ హెచ్ 16 వద్ద వాహనాల క్రమబద్ధీకరించడం మొదలగునవి చేసినందుకు "చోళన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తమిళనాడు కేంద్రంగా పనిచేస్తున్న సంస్థ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ శాఖ వారు సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రజలకు సేవ చేసినందుకుగాను పి. శ్రీనివాసరావు(డి.ఎస్.పి ఎస్సీ,ఎస్టీ, సెల్)కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గొర్ల టైటాన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ సలీం శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్ పీ బొడ్డేపల్లి కృష్ణారావు సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ... పోలీసులు చేస్తున్న వృత్తి ధర్మాన్ని ఇలాంటి సంస్థలు గుర్తించి సన్మానించడం చాలా ఆనందదాయకమని, ఇలాంటి ప్రోత్సాహాలు వలన అధికారులకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.

## మరో క్షిపణి ప్రయోగం విజయవంతం

దిల్లీ: దేశానికి ఎలాంటి ముప్పు ఎదురైనా దీటుగా స్పందించడానికి భారత్ అన్ని విధాలా సమాయత్తమవుతోంది. భారత్-చైనా మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇప్పటికే తేల్చి చెప్పిన భారత్.. అందుకు అనుగుణంగా అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. దీనిలో భాగంగా భారత వాయుసేన అమ్ముల పొదిలోకి సరికొత్త అస్త్రాన్ని పరీక్షించింది. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అభివృద్ధి చేసిన యాంటీ రేడియేషన్ క్షిపణి 'రుద్రం-1' ని భారత్ పరీక్షించింది. బాలాసోర్‌లో సుఖోయ్-30 నుంచి ప్రయోగించిన ఈ అస్త్రం నిర్దేశిత లక్ష్యాలను ఛేదించింది. ఈ క్షిపణి భారత వాయుసేనను మరింత బలోపేతం చేయనుంది. శత్రు రాడార్లు, ట్రాకింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలకు నాశనం చేసేందుకు దీనిని అభివృద్ధి చేశారు.

**హర్షం వ్యక్తం చేసిన రాజ్‌నాథ్**

క్షిపణి ప్రయోగం విజయవంతమవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్‌డీవో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. "నవతరం యాంటీ రేడియేషన్ క్షిపణి రుద్రం-1 పరీక్ష విజయవంతమైంది. డీఆర్‌డీవోతోపాటు క్షిపణి అభివృద్ధిలో పాల్గొన్న అందరికీ అభినందనలు" అంటూ ట్వీట్ చేశారు.

**వరుస క్షిపణి ప్రయోగాలు**

భారత్-చైనా మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో భారత్ వరుస క్షిపణి ప్రయోగాలను నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలే నాలుగు క్షిపణులను పరీక్షించిన భారత్.. నిర్భయ మిసైల్‌ను భారత్-చైనా సరిహద్దులకు కూడా తరలించింది. మరోవైపు 700 కి.మీ ల లక్ష్యాలను ఛేదించే సామర్థ్యమున్న శౌర్య క్షిపణులను సైతం వినియోగించుకునేందుకు మోదీ ప్రభుత్వం అనుమతులిచ్చింది. అంతేకాకుండా స్మార్ట్ టార్పిడో క్షిపణిని కూడా పరీక్షించింది. వీటితోపాటు హైపర్ సోనిక్ టెక్నాలజీ డెమోన్‌స్ట్రేటర్ వెహికల్ (హెచ్ఎస్‌టీడీవీ)ని కూడా భారత్ ప్రయోగించింది.

### టిసిఎస్ గ్లోబల్ కోడింగ్ పోటీలో 40 మంది గీతం విద్యార్థులు

## భారీ వేతనంతో ఉద్యోగాలు




సాగర్‌నగర్ : ప్రపంచ ప్రఖ్యాత ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ( టిసిఎస్) కంప్యూటర్ కోడింగ్ పై 'కోడ్ విటా ' పేరిట నిర్వహిచిన ప్రపంచ స్థా యి కోడింగ్ పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంకు చెందిన 40 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగావకాశాలను సహితం అందుకున్నారు.

టిసిఎస్ 'కోడ్ విటా' లో విజయం సాధించిన వారికి రూ.7లక్షల రూపాయల వార్షిక వేతనంతో ఉద్యోగాన్ని కంపెనీ ఆఫర్ చేసిందని గీతం కెరీర్ సర్వీసెస్ అసిస్టెంట్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ శుక్రవారం తెలిపారు.

టిసిఎస్ కోడ్ విటా లో విజయం సాధించడం అంటే విద్యార్థులలోని కోడింగ్ ప్రతిభతో పాటు చదువులో వారి ఉత్తీర్ణత, ప్రాజెక్టులు, ఇంటర్న్ షిప్ వంటి అంశాలను పరిగణన లోకి తీవుకుంటారని తెలిపారు. ఈ సారి విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూలలో కరోనా సమయంలో టెక్నాలజీ వినియోగం, సాధారణ ప్రజల జీవితంలో తీసుకు రావలసిన మార్పులపై విద్యార్థుల అవగాహనను పరీక్షించారని తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు అధునాతన టెక్నాలజీ లపై టిసిఎస్ శిక్షణ ఇవ్వనున్నదని తెలిపారు. బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధపై శిక్షణ ఇస్తారని వెల్లడించారు. విద్యార్థుల ప్రతిభను గీతం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్ అభినందించారు.

## ప్రణాళికాబద్ధంగా నగరాన్ని తీర్చిదిద్దాలి

### - జివియంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం :- జివిఎంసి వార్డు సచివాలయ వార్డు కార్యదర్శులు నిబద్దతతో పనిచేయాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన స్పష్టం చేసారు. శుక్రవారంVMRDA ఎరీనా చిల్డ్రన్ థియేటర్ లో వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సచివాలయ వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్ళాలని, ప్రతి ఒక్కరూ హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్, డైరీ రాయాలన్నారు. మీపై చాలా బాధ్యతలు ఉన్నాయని క్రమశిక్షణతో పని చేయాలని, విధులలో అలసత్వం పనికిరాదని హితవు పలికారు, ప్రతి వార్డులో మొత్తం 1200 వరకు ఇళ్ళు ఉంటాయని, అందులో ఎన్ని నివాస గ్రహాలు, సెమీ నివాస గృహాలు, వాణిజ్య గృహాలు ఉన్నాయో తెలుసుకొని వాటిపై మీకు పూర్తి అవగాహన కలిగియుండాలన్నారు. ప్రతి రోజు వార్డును తనిఖీ చేసి ఎవ్వరైన కొత్తగా ఇళ్ళు నిర్మిస్తున్నారా? వాటికి ప్లాన్ ఉన్నాదా? అని తెలుసుకోవాలన్నారు. ప్లానింగ్ సంబందించిన డాటాపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. అక్రమ నిర్మాణములను గుర్తించి వాటిని నిలువరించాలన్నారు. జివిఎంసి పరిధిలో చాలా వరకు అన్ని జోన్లలో BPS, LRS అప్లికేషన్లు పెండింగ్ ఉన్నాయని వాటిని 3రోజులలో క్లియర్ చేయాలని కార్యదర్శులను హెచ్చరించారు. ఈ రోజు సాయంత్రంలోగా కనీసం ఒకటి లేక రెండు LRSను అప్లోడ్ చేయాలని లేని యెడల క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ 15 రోజులకు ఒక సారి ప్లానింగ్ కార్యదర్శులు రివ్యూ మీటింగు పెట్టమని సి.సి.పి. ని ఆదేశించారు. ఇప్పటి నుండే కష్టపడి పనిచేస్తే పైకి ఎదగడానికి మంచి అవకాసం ఉంటుందన్నారు. తదుపరి చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత మాట్లాడుతూ, మీకు రెండు సార్లు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినదని, ఇంకా మీకు పూర్తిగా అవగాహన రాలేదని, ఇకపై అలా జరిగితే మీపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు, ఫీల్డుకు వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. అనంతరం, వివిధ అంశంలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లతతో పాటూ, ఏ.సి.పి.లు, టి.పి.ఎస్.లు, టి.పి.ఓ.లు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com